వీలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలుబడుతున్న

ప్రజా స్వేచ్ఛ

PRAJA SWECHA

రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక

తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

+91 9381910611 , 7989289492



www.prajaswecha.com

# ప్రజా స్వేచ్ఛ


PRAJA SWECHA

రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక






| హైదరాబాద్ | సంచిక : 1 | సంపుటి : 214 | ఎడిటర్ : తరిగొప్పుల లక్ష్మి మహేందర్ ప్రజాపతి | ఫిబ్రవరి 2025 | వెల : రూ 10/- |
|---|---|---|---|---|---|


# చెల్లని వేయినోటు కేసీఆర్

- తెలంగాణను అప్పులకుప్పగా చేసిన ఘనుడు
- పదేళ్లలో 7లక్షల కోట్లు అప్పు చేసి..ధనిక రాష్ట్రమని అబద్దాలు
- ఫామ్‌హౌజ్ జీవితంతో ప్రజలకు సంబంధాలు తెగిపోయాయి
- ఎవరేం చేశారో లెక్కలు చెప్పడానికి నేను సిద్ధం
- అసెంబ్లీకి వస్తే లెక్కలు చెబుతా..ఎవరేం చేశారో తేలుద్దాం
- టిక్‌టాక్ లైకులతో సంబరపడి పోతున్న కేసీఆర్
- మొగిలిగిద్ద సభలో నిప్పులు చెరిగిన సీఎం రేవంత్ రెడ్డి

రంగారెడ్డి,

ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను అప్పుల రాష్ట్రంగా మార్చి, రాష్ట్రపై ఏడు లక్షల కోట్లు అప్పు పెట్టిన కెసిఆర్, చెల్లని వేయిరూపాయిల నోటు లాంటి వాడని సీఎం రేవంత్‌రెడ్డి ధ్వజమెత్తారు. -మిగతా 3 లో



## పేదల బాధలను పట్టించుకోని ఆప్

- అందరికీ ఇల్లు ఉండాలన్నదే నా కల
- ఢిల్లీ ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోడీ

న్యూఢిల్లీ,

ప్రతి పేద కుటుంబానికి సొంతిల్లు ఉండాలన్నదే తన కల అని ప్రధాని మోడీ అన్నారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ద్వారకా ప్రాంతంలో మోడీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బహిరంగ సభలో మోడీ మాట్లాడుతూ ఆమ్ ఆద్మీ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. తనకు సొంతిల్లు లేదని.. -మిగతా 3 లో



## తాను కొడితే మామూలుగా ఉండదు

### గట్టిగా కొట్టడం తనకు అలవాటు

- కాంగ్రెస్ ఏడాది పాలనలోనే రాష్ట్రం దివాళా
- అప్పుడే కరెంట్ కోతలు..నీటి సమస్యలు
- పాజెక్టులను పూర్తిగా పండబెట్టారు
- కాంగ్రెస్ వాళ్లు కనబడితే జనాలు కొట్టేలా ఉన్నారు
- నేను చెప్పినా వినకుండా కాంగ్రెస్‌కు ఓటేసి అనుభవిస్తున్నారు
- జహీరాబాద్ బిఆర్ఎస్ నేతల భేటీలో కేసీఆర్ ఘాటు వ్యాఖ్యలు

గజ్వెల్,

తాను కొడితే మామూలుగా ఉండదని.. గట్టిగా కొట్టడం తన అలవాటని బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ అన్నారు. ఈ మేరకు ఎర్రవల్లి ఫామ్‌హౌజ్‌లో బిఆర్ఎస్ నేతల సమావేశంలో బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు కీలక వ్యాఖ్యలు చేశారు. జహీరాబాద్ బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకులతో ఆయన సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా -మిగతా 3 లో



## కేసీఆర్ ఫామ్‌హౌజ్ వీడి అసెంబ్లీకి రావాలి

- పిట్టలదొర మాటలు కట్టిపెట్టి ప్రజల్లో తిరగాలి
- సమస్యలు తెలుసుకుని మాట్లాడితే సమాధానం చెబుతాం
- కేసీఆర్ గంభీర వ్యాఖ్యలపై మండిపడ్డ మంత్రి పొంగులేటి

హైదరాబాద్,

కేసీఆర్ గర్జనలు, గంభీరాలు గమనిస్తున్నామని మాజీ సీఎం కేసీఆర్ వ్యాఖ్యలపై మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కౌంటర్ ఇచ్చారు. ఫామ్ హౌస్‌లోనే ఉండి మాట్లాడతారా.. లేక అసెంబ్లీకి వస్తారా అని ప్రశ్నించారు. -మిగతా 3 లో

# ప్రపంచంలో మూడో ఆర్థిక శక్తిగా భారత్

### వికసిత్ భారత్ నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యం

- సామాజిక, ఆర్థిక, రాజకీయ సుస్థిరతతో ఆదర్శం
- మూడో టర్మ్‌లో ..మూడురెట్ల వేగంతో అభివృద్ధి
- బడ్జెట్‌లో రైతులు, మహిళలు, పేదలు, యువతకు ప్రాధాన్యం
- స్వయంసమృద్ధి, స్వావలంబన దిశగా దేశం పురోగతి
- 370 ఆర్టికల్ రద్దుతో కాశ్మీర్‌లో ప్రశాంత పరిస్థితులు
- 25 కోట్ల మందిని దారిద్య్రం నుంచి బయటకు తీసుకొచ్చాం
- 3కోట్ల మంది పేదలకు ఇల్లు నిర్మించబోతున్నాం
- కృత్రిమ మేధ రంగంలో 'భారత ఏఐ మిషన్'
- ప్రయాగ్‌రాజ్ తొక్కిసలాట ఘటన విచారకరం
- పార్లమెంట్ ఉభయసభలను ఉద్దేశించి రాష్ట్రపతి ముర్ము ప్రసంగం





న్యూఢిల్లీ

సామాజిక, ఆర్థిక, రాజకీయ సుస్థిరతలో ఈ ప్రపంచానికి భారత్ ఆదర్శంగా నిలిచిందని, మన ముందున్న ఏకైక లక్ష్యం.. 'వికసిత్ భారత్' నిర్మాణమే..అని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. ప్రపంచంలోనే భారత్‌ను మూడో ఆర్థిక శక్తిగా నిలపనున్నట్లు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తెలిపారు. -మిగతా 3 లో




## రాష్ట్రపతి ముర్ముపై సోనియా అసహజ వ్యాఖ్యలు

- తీవ్రంగా ఖండించిన రాష్ట్రపతి భవన్
- సోనియాది పూర్ టేస్ట్ అంటూ కామెంట్స్

న్యూఢిల్లీ,

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగంపై కాంగ్రెస్ అగ్రనేత, రాజ్యసభ ఎంపీ సోనియా గాంధీ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. సోనియా గాంధీ వ్యాఖ్యలపై ఇప్పటికే బీజేపీ నేతలు విరుచుకుపడుతుండగా.. తాజాగా సోనియా గాంధీ కామెంట్స్‌పై రాష్ట్రపతి కార్యాలయం స్పందించింది. సోనియా వ్యాఖ్యలకు -మిగతా 3 లో




## ట్యాక్స్ ఫ్రీ రాష్ట్రంగా సిక్కిం

- అక్కడ ఆదాయపు పన్ను వర్తించదు
- ఎంత సంపాదించుకున్న నో ట్యాక్స్

న్యూఢిల్లీ,

రాబోయే కేంద్ర బడ్జెట్‌లో ఆదాయ పన్ను కూడా ఒక అంశం కావడంతో దీనిపై ఎలాంటి నిర్ణయాలు ఉంటాయన్న దానిపై ఉద్యోగుల్లో ఏటా ఆశలు ఉంటాయి. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు శుక్రవారం ప్రారంభం కానుండగా, -మిగతా 3 లో

## ఫామ్‌హౌజ్‌లో కేసీఆర్ కుంభకర్ణ నిద్ర

- అసెంబ్లీకి రావాలంటేనే భయపడుతున్న నేత
- మంత్రి కోమటిరెడ్డి ఘాటు వ్యాఖ్యలు

హైదరాబాద్

అసెంబ్లీకి వచ్చి ప్రజాసమస్యలపై చర్చించాల్సిన ప్రతిపక్ష నేత కేసీఆర్ ఫాంహౌస్ లో కుంభకర్ణుడిలా నిద్రపోతున్నాడని మంత్రి కోమటిరెడ్డి అన్నారు. అసెంబ్లీకి రావాలంటే భయపడుతున్నాడంటూ.... బిచ్చగాళ్ల అవగాహన లేకుండా మాట్లాడుతుంటే సమాధానం చెప్పాల్సిన అవసరంలేదన్నారు. కాంగ్రెస్ ఎంపీలు కొట్లాడితేనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్న మంత్రి కోమటిరెడ్డి... తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ పాత్ర శూన్యమన్నారు. అప్పట్లో రాజీనామా చేయడం.. బైఎలక్షన్ నిర్వహించడం.. -మిగతా 3 లో




# ఆకాశాన్నంటుతున్న బంగారం ధరలు

**ఒక్కరోజే 11వందలు పెరిగి రూ.84,900కి చేరిక**




**న్యూఢిల్లీ,**
బంగారం ధర పరుగులు పెడుతోంది. పెళ్లిళ్ల సీజన్ మొదలైన వేళ ప్రజలకు షాక్ ఇస్తోంది. పుస్తెలు చేయించడం కూడా కష్టమే అన్న తీరులో ధరలు దౌడు తీస్తున్నాయి. 10 గ్రాముల మేలిమి బంగారం ధర సరికొత్త గరిష్ఠాన్ని నమోదు చేసింది. ఈ ఒక్క రోజులోనే రూ.1100 పెరిగి దేశ రాజధాని దిల్లీలో రూ.84,900కి చేరింది. దేశీయంగా కొనుగోళ్ల మద్దతు, అంతర్జాతీయ పరిణామాల నేపథ్యంలో బంగారం ధరలు రెక్కలు రావడానికి కారణమని ఆల్ ఇండియా సరఫా అసోసియేషన్ పేర్కొంది. దేశీయంగా జనవరి 1న 10 గ్రాముల బంగారం ధర రూ.79,390 ఉండగా.. నెల చివరకు రూ.5,510 మేర పెరగడం గమనార్హం. అటు కిలో వెండి ధర సైతం రూ.95 వేలు దాటింది. గురువారం వెండి కిలో రూ.94,150గా ఉండగా.. ఒక్కరోజులో ఏకంగా రూ.850 పెరిగింది. అంతర్జాతీయంగా ఔన్సు (31.10 గ్రాముల) బంగారం ధర 2800 డాలర్ల మార్కు దాటి ఇంట్రాడేలో 2859 డాలర్లకు ఎగబాకింది. అదే సమయంలో మన రూపాయి బలహీనంగా ఉండడం బంగారం ధర పెరుగుదలకు కారణమని అనలిస్టులు చెబుతున్నారు. డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ ఇప్పటికే భారీగా క్షీణించింది. దీన్ని అడ్డుకొనేందుకు, బంగారం దిగుమతులను నిరుత్సాహ పరిచేందుకు దిగుమతి సుంకాన్ని వచ్చే బ్జడెట్లో పెంచుతారనే అభిప్రాయం వ్యాపార వర్గాల్లో ఉంది. అందువల్ల ధర మరింత పెరుగుతుందనే అంచనాతో కొనుగోలు చేసి ఉంచుతున్నారని అనలిస్టులు చెబుతున్నారు. ఒకవేళ ఎలాంటి మార్పులూ లేకపోతే బంగారం ధరలు దిగి రావొచ్చు. మరోవైపు, అమెరికా అధ్యక్షుడు ట్రంప్.. మెక్సికో, కెనడా, చైనా వంటి దేశాలపై టారిఫ్‌లు విధిస్తామని హెచ్చరిస్తుండడంతో వాణిజ్య యుద్ధ భయాలు ఉన్నాయి. ఇవి కూడా పసిడి ధర పెరిగేందుకు కారణం కావొచ్చని అనలిస్టులు విశ్లేషిస్తున్నారు.

# యూనివర్సిటీ ప్రొఫెసర్లకు ప్రభుత్వం గుడ్ న్యూస్..




**హైదరాబాద్**
తెలంగాణలోని విశ్వవిద్యాలయాల ప్రొఫెసర్లకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్తను అందించింది. ప్రొఫెసర్ల పదవీ విరమణ వయసును 60 నుండి 65 ఏళ్లకు పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలలో ప్రొఫెసర్ల పదవీ విరమణ వయసును 65 ఏళ్లకు పెంచాలని రాష్ట్ర ఉన్నత విద్యామండలి ప్రభుత్వానికి ప్రతిపాదన సమర్పించింది. ఉన్నత విద్యాశాఖ పరిధిలో పన్నెండు విశ్వవిద్యాలయాలు ఉన్నాయి. వాటిలో 2,817 ప్రొఫెసర్ పోస్టులు మంజూరు కాగా, ప్రస్తుతం 757 మంది మాత్రమే పనిచేస్తున్నారు. 2,060 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ప్రతి నెలా ఉస్మానియా, జేఎన్‌టీయుహెచ్, కాకతీయ విశ్వవిద్యాలయాలలో ఇద్దరు ముగ్గురు చొప్పున ప్రొఫెసర్లు పదవీ విరమణ పొందుతున్నారు.

# కుంభమేళాలో 30 కోట్లమంది పుణ్యస్నానాలు ..



**ఉత్తరప్రదేశ్:**
ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో మహా కుంభమేళా ఘనంగా కొనసాగుతోంది. గంగ, యమున, సరస్వతి నదులు కలిసే త్రివేణీ సంగమంలో పవిత్ర స్నానాలు ఆచరించేందుకు ప్రపంచం నలుమూలల నుంచి భక్తులు పోటెత్తుతున్నారు. దీంతో ప్రయాగ్‌రాజ్ భక్తజనసందోహంగా మారింది. ఈ నేపథ్యంలో ఇప్పటి వరకూ ఈ కుంభమేళాలో గురువారం నాటికే 30 కోట్ల మంది పవిత్ర స్నానాలు ఆచరించినట్లు యూపీ అధికారులు తాజాగా వెల్లడించారు.


# రాష్ట్రపతి పట్ల కాంగ్రెస్ పరివారం అహంకారం

-గిరిజన మహిళ పట్ల ఇంతటి దురహంకారమా
-సోనియా, రాహుల్ తీరుపై మండిపడ్డ మోడీ




**న్యూఢిల్లీ,**
రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పట్ల కాంగ్రెస్ నాయకత్వం అహంకారం, అగౌరవాన్ని ప్రదర్శిస్తోందని మోడీ ఆరోపించారు. 'షాహి పరివార్(రాజకుటుంబం) అహంకారాన్ని చూడండి. గిరిజన నేపథ్యం నుంచి వచ్చి ప్రెసిడెంట్ ద్రౌపది ముర్ముని అవమానించారు. షాహి కుటుంబ సభ్యుడు ఒకరు ప్రసంగాన్ని 'బోరింగ్' అని అభివర్ణించారు. మరొకరు పాపం అంటూ గిరిజనులను అవమానించారు' అని సోనియా గాంధీ పేరుని నేరుగా ప్రస్తావించకుండా ప్రధాని విమర్శించారు. బడ్జెట్ సమావేశాలకు ముందు పార్లమెంట్ సంయుక్త సమావేశంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగించారు. ఈ ప్రసంగంపై ప్రతిపక్ష కాంగ్రెస్, ఇతర ప్రతిపక్ష పార్టీలు పెదవివిరిచాయి. అయితే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ రాష్ట్రపతిని ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి. ఢిల్లీ ద్వారకలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ప్రధాని నరేంద్రమోడీ, సోనియా గాంధీపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గిరిజన వర్గం నుంచి వచ్చిన రాష్ట్రపతిని అవమానించారని మండిపడ్డారు.రాష్ట్రపతి ప్రసంగం తర్వాత సోనియా గాంధీ మాట్లాడుతూ.. 'రాష్ట్రపతి చివరికి అలసిపోయారు. ఆమె మాట్లాడలేకపోయింది, పాపం' అని సోనియా గాంధీ అన్నారు. రాహుల్ గాంధీ ప్రసంగాన్ని 'బోరింగ్' అని అన్నారు. ఈ వ్యాఖ్యలపై బీజేపీ ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. రాజ్యాంగంగా అత్యున్నత పదవిని కాంగ్రెస్ అవమానించిందని, గిరిజనులపై కాంగ్రెస్ వైఖరిని ఇది స్పష్టం చేస్తుందని ఆరోపించింది. అయితే, తన తల్లి సోనియాగాంధీ వ్యాఖ్యలపై ఎంపీ ప్రియాంకా గాంధీ వివరణ ఇచ్చారు. ' నా తల్లి 78 ఏళ్ల మహిళ. రాష్ట్రపతి సుదీర్ఘ ప్రసంగం ద్వారా అలసిపోయినట్లు మాత్రమే చెప్పారు. రాష్ట్రపతిపై తమకు పూర్తి గౌరవం ఉందని, ఈ విషయాన్ని మీడియా వక్రీకరించడం దురదృష్టకరం' అని ఆమె అన్నారు.

# ఎమ్మెల్యే అనర్హత పిటిషన్‌పై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు




**హైదరాబాద్,**
తెలంగాణలో పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వ్యవహారంపై సుప్రీంకోర్టులో శుక్రవారం విచారణ జరిగింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ బిఆర్ గవాయ్, జస్టిస్ జార్జి మైస్‌లతో కూడిన ధర్మాసనం విచారణ జరిపింది. హైకోర్టు నాలుగు నెలల్లో ఎమ్మెల్యేలపై నిర్ణయం తీసుకోవాలని గత ఏడాది మార్చిలో చెప్పినా ఇంత వరకు నిర్ణయం తీసుకోలేదని కౌశిక్ రెడ్డి తరపు న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. తగిన సమయంలో స్పీకర్ నిర్ణయం తీసుకోవడం లేదని న్యాయవాది తెలిపారు. ఈ వ్యవహారంలో ఇప్పటికే ఎమ్మెల్యేలకు నోటీసులు ఇచ్చామని అసెంబ్లీ కార్యదర్శి తరపు సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గి.. కోర్టుకు చెప్పారు. నిర్ణయం తీసుకోవడానికి స్పీకర్ ఎమ్మెల్యేలకు తగిన సమయం ఇవ్వాలని గతంలో సుప్రీంకోర్టు ఆదేశాలు ఇచ్చిందని రోహత్గి గుర్తు చేశారు. "బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఫిరాయింపులపై నిర్ణయం తీసుకోవడానికి... మీ దృష్టిలో తగిన సమయం అంటే ఎంత? రీజనబుల్ టైమ్ అంటే.. మహారాష్ట్ర తరహాలో శాసనసభ గడువు ముగిసేవరకా?" అంటూ తెలంగాణ స్పీకర్‌ను సుప్రీం ధర్మాసనం సూటిగా ప్రశ్నించింది. స్పీకర్‌ను అడిగి నిర్ణయం చెపుతామని సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గి తెలిపారు. ఎంత సమయం కావాలో మీరే స్పీకర్‌ను కనుక్కొని చెప్పాలని రోహత్గికి జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం సూచించింది. తదుపరి విచారణను వచ్చే వారానికి సుప్రీం కోర్టు వాయిదా వేసింది. సుప్రీంకోర్టులో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, దానం నాగేందర్ , తెల్ల వెంకటరావుపై అనర్హత వేటు వేయాలనే పిటిషన్‌పై కోర్టు విచారణ జరిపింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి, వివేకానంద ఈ పిటిషన్ దాఖలు చేశారు. బీఆర్ఎస్ పై గెలిచి కాంగ్రెస్ పార్టీలోకి కడియం, దానం నాగేందర్ , తెల్ల వెంకటరావు సహా పదిమంది ఎమ్మెల్యేలు పార్టీ ఫిరాయించారు. దీనిపై జస్టిస్ బి ఆర్ గవాయి, జస్టిస్ అగస్టీన్ జార్జ్ ధర్మాసనం విచారణ జరిపింది. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలు తెల్లం, కడియం, దానంపై స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేశారు. పార్టీ ఫిరాయింపులపై నాలుగు వారాల్లోగా స్పీకర్ నిర్ణయం తీసుకునేలా ఆదేశాలు ఇవ్వాలని పిటిషన్ వేశారు. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలకు తెలంగాణ స్పీకర్ కనీసం నోటీసు ఇవ్వలేదని పిటిషన్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పేర్కొన్నారు.

# రాష్ట్రంలో గులియన్ బారే సిండ్రోమ్ కేసు




**హైదరాబాద్,**
దేశంలో గులియన్ బారే సిండ్రోమ్ కలకలం సృష్టిస్తోంది. ఈ కేసులు పెరుగుతుండడం భయాందోళనలను రేకెత్తిస్తోంది రాష్ట్రంలో తొలి గులియన్ బారే సిండ్రోమ్(జీబీఎస్) కేసు నమోదైంది. హైదరాబాద్‌లో జీబీఎస్ కేసును వైద్యులు గుర్తించారు. సిద్దిపేటకు చెందిన మహిళకు జీబీఎస్ లక్షణాలు ఉండడంతో హైదరాబాద్ కిమ్స్ ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నారు. బాధిత మహిళ వెంటిలేటర్ పై చికిత్స పొందుతోంది. పొరుగు రాష్ట్రమైన మహారాష్ట్రలో ఇదివరకే దాదాపు 100కు పైగా జీబీఎస్ కేసులు నమోదు కావడం ఆందోళనకు గురి చేస్తోంది. బ్యాక్టీరియా, వైరల్ ఇన్ఫెక్షన్ కారణంగా ఇమ్యూనిటీ తక్కువగా ఉన్నవారు ఈ జీబీఎస్ బారిన పడే అవకాశాలు ఉన్నాయని వైద్యులు వెల్లడించారు. శరీరానికి సోకిన ఇన్ ఫెక్షన్ కు ప్రతిస్పందించే రోగ నిరోధక వ్యవస్థ పొరపాటున నరాలపై దాడి చేసే అరుదైన పరిస్థితే ఈ జీబీఎస్. మోడీకి ట్రంప్ తాజా ఆఫర్..! సై అంటే మీ వాళ్ల జోలికి రాం..? ఈ వ్యాధి బారిన పడిన వారికి ఒళ్లంతా తిమ్మిరిగా మారుతుంది. కండరాలు బలహీనంగా మారిపోతాయి. డయేరియా, పొత్తికడుపులో నొప్పి, వాంతులు వంటి లక్షణాలు కనిపిస్తాయి. జలుబు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటివి కూడా కనిపిస్తాయి. కలుషిత ఆహారం, నీటి ద్వారా ఈ బ్యాక్టీరియా సోకుతుందని డాక్టర్లు చెబుతున్నారు. అయితే జీబీఎస్ అంటువ్యాధి కాదని.. ఎవరూ భయాందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేస్తున్నారు. బాధితులకు సరైన చికిత్స అందిస్తే కోలుకుంటారని చెబుతున్నారు. అయితే దీని చికిత్స చాలా ఖరీదైనదని.. రోగికి ఇచ్చే ఇమ్యునోగ్లోబిన్ ఇంజెక్షన్ ధర ఒక్కొక్కటి వేలల్లో ఉంటుందని చెబుతున్నారు. ఈ వ్యాధి బారిన పడకుండా ఉండాలంటే రోగ నిరోధక శక్తి అధికంగా ఉండాలి. ఎందుకంటే రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్నవారికి ఈ వ్యాధి సోకే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఈ వ్యాధి ప్రభావం వల్ల రోగనిరోధక శక్తి పూర్తిగా దెబ్బతిని నరాల వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతుంది.

# నేడు ఢిల్లీకి వెళ్లనున్న సీఎం చంద్రబాబు



**అమరావతి,**
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శనివారం ఢిల్లీకి వెళ్లనున్నారు. ఫిబ్రవరి 5న ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఆయన ప్రచారం చేయనున్నారు. ఎన్డీయే పొత్తులో భాగంగా బీజేపీ తరఫున ప్రచారం చేయాలని టీడీపీ నిర్ణయించింది. ఈ మేరకు ఢిల్లీకి చంద్రబాబు రేపు వెళ్లనున్నారు. బీజేపీకి మద్దతుగా తెలుగువారున్న ప్రాంతాల్లో ఆయన ప్రచారం చేయనున్నారు. దీనికి సంబంధించి నేడు ఢిల్లీలో ఆంధ్ర అసోసియేషన్‌తో టీడీపీ ఎంపీలు సమావేశం కానున్నారు. ఆదివారం రోజు ఎంపీలతో కలిసి బీజేపీ తరఫున చంద్రబాబు ప్రచారం చేయనున్నారు. కాగా, ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ప్రచారం ఊపందుకుంది. కాంగ్రెస్, బీజేపీ, ఆప్ పార్టీలు ప్రచారాన్ని ముమ్మరం చేశాయి. ప్రతి పార్టీ తమ అగ్రనాయకులను రంగంలోకి దింపుతూ ప్రజలను ఆకర్షించే ప్రయత్నాలు చేస్తున్నాయి. ఎన్నికలకు మరి కొన్ని రోజులు మాత్రమే ఉండడంతో జోరుగా ప్రచారం సాగుతోంది. పోటాపోటీలు ర్యాలీలు, బహిరంగ సభలు నిర్వహిస్తున్నారు. ఎన్నికల మ్యానిఫెస్టోలు ప్రకటిస్తూ ఓటర్లను తమవైపునకు తిప్పుకునే ప్రయత్నం చేస్తున్నాయి. మరోవైపు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల విషయంలో ముఖ్య నేతలకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. ఉభయ గోదావరి జిల్లాలు, ఉమ్మడి కృష్ణా- గుంటూరు జిల్లాల నేతలతో నేడు ఆయన టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్యాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పేరాబత్తుల రాజశేఖర్, ఆలపాటి రాజేంద్ర ప్రసాద్‌ను కూటమి అభ్యర్థులుగా బలపరిచామని తెలిపారు. ఫిబ్రవరి 27న జరిగే ఎన్నికల్లో వారిని భారీ మెజార్టీతో గెలిపించేలా చూడాలని ఆదేశించారు.

www.prajaswecha.com
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA

# చెల్లని వేయినోటు కేసీఆర్

(మొదటి తరువాయి)

కేసీఆర్ రద్దయిన వెయ్యి నోటు లాంటి వారు.. ఆయనకు విలువలేదు. ఫామ్‌హౌస్‌లో ఉన్న ఆయనకు ప్రజలతో సంబంధాలు తెగిపోయినట్లున్నాయి. ఇప్పుడు మెదడు కూడా సరిగా పనిచేయడం లేదని ఘాటు విమర్శలు చేశారు. ప్రజలు తిరస్కరించినా భారాస మారలేదు. రంగారెడ్డి జిల్లా మొగిలిగిద్ద లో ఏర్పాటు చేసిన ప్రభుత్వ పాఠశాల వార్షికోత్సవం సందర్భంగా జరిగిన సభలో సీఎం ప్రసంగించారు. గట్టిగా కట్టె పట్టుకుని నిలబడలేడు...గంభీరంగా గమనిస్తున్నారట..ఆయన కొడుకును, అల్లుడిని అచ్చోసిన ఆంబోతుల్లా వదిలారు...అంటూ ఘాటు విమర్శలు చేశారు. రూ.7లక్షల కోట్లు అప్పు చేసి 2023లో మాకు అప్పగించారు. గత ప్రభుత్వం రూ.18వేల కోట్లే రుణమాఫీ చేసింది. గత ప్రభుత్వం చేసిన రుణమాఫీ వడ్డీలకే సరిపోయింది. మేం అధికారంలోకి వచ్చిన 60 రోజుల్లోనే రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేశాం. రుణమాఫీ చేయలేదంటున్న కేసీఆర్ అసెంబ్లీకి వస్తే లెక్కలు చెబుతాం. ఫామ్‌హౌస్‌లో ఉండి సోది చెప్పటం కాదు.. అసెంబ్లీకి రండి.. లెక్కలు చెబుతాం. ఏ గ్రామంలో ఏ రైతుకు ఎంత రుణమాఫీ చేశామో శాసనసభలో పెడతాం. కేసీఆర్‌కు చిత్తశుద్ధి, నిజాయతీ ఉంటే అసెంబ్లీకి వచ్చి మాట్లాడాలి. రైతు భరోసా ఎగ్గొడతారని కేసీఆర్ చెబుతున్నారు. మీలాగా మాట తప్పే వ్యక్తిని కాదు. దళితులకు 3 ఎకరాల భూమి, దళిత ముఖ్యమంత్రి, డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు అని అనేక హామీలు ఇచ్చి మాట తప్పిన చరిత్ర కేసీఆర్‌ది. పదేళ్లు పాలించి ప్రజల దగ్గరకు వెళ్తే పార్లమెంట్ ఎన్నికల్లో డిపాజిట్లు కోల్పోయారు. పాలమూరు ప్రాజెక్టులు పూర్తి చేస్తానని హామీ ఇచ్చి.. ఇక్కడి ప్రాజెక్టులను పండబెట్టారని విమర్శలు గుప్పించారు. భారాస పదేళ్లలో ఇవ్వలేని ఉద్యోగాలను ఏడాదిలో ఇచ్చాం. సోషల్ మీడియాలో నాకంటే ఎక్కువ లైక్‌లు వచ్చాయంటు న్నారు. కేంద్రమంత్రి, సీఎంగా చేసిన కేసీఆర్ సోషల్ మీడియాలో లైక్‌లు చూసి సంబరపడుతున్నారు. అసెంబ్లీకి వచ్చి చర్చలో పాల్గొంటే. మీరో.. నేనో తేల్చుకుందాం. ప్రజలు బాధపడుతున్నారని కేసీఆర్ అంటున్నారు. ఎవరూ బాధపడటం లేదు. రూ.2లక్షల రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఫీజు రీయింబర్స్ మెంట్, ఆరోగ్యశ్రీ రూ.10లక్షలు, రైతు భరోసా పథకాలు అమలు చేస్తున్నాం‘ అని సీఎం వివరించారు. తెలంగాణను ధనిక రాష్ట్రంగా మార్చినట్లు ప్రకటించిన సీఎం రేవంత్ రెడ్డి, గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేసిన నిర్ణయాలను విమర్శించారు. తెలంగాణను అప్పుల గండం నుంచి గట్టెక్కించినట్లు ధ్వజమెత్తారు. 2023లో మా వద్దకి రూ.7 లక్షల కోట్లు అప్పు చేయడంతో వచ్చిన తెలంగాణ ప్రభుత్వం, గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం కేవలం రూ.18వేల కోట్ల రుణమాఫీ మాత్రమే చేసింది. ఈ రుణమాఫీ వడ్డీలకే సరిపోయింది. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 60 రోజుల్లోనే రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేయడం జరిగిందని అన్నారు. కేసీఆర్ అసెంబ్లీకి వచ్చి లెక్కలు చెబుతారని నమ్ముతుంటే, ఆయన ఫామ్‌హౌస్‌లో ఉండి సోది మాట్లాడటం కాదు, నిజం చెప్పాలి. అసెంబ్లీకి రమ్మని, రైతులకు ఎన్ని రుణమాఫీలు చేశామో అసెంబ్లీ ముందు వివరంగా చెప్పాలని అన్నారు. కేసీఆర్ కు చిత్తశుద్ధి ఉంటే, అసెంబ్లీకి వచ్చి మాట్లాడాలి. దళితుల కోసం 3 ఎకరాల భూమి, దళిత సీఎం, డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు వంటి హామీలను ఇచ్చి మాట తప్పిన చరిత్ర కేసీఆర్ కు ఉంటే, అది ప్రజల్ని మోసం చేయడమే అని రేవంత్ రెడ్డి ఘాటుగా విమర్శించారు. పదేళ్ల పాటు పాలించిన కేసీఆర్, ప్రజల నుంచి తప్పించి పార్లమెంట్ ఎన్నికల్లో డిపాజిట్ కోల్పోయారు. పాలమూరు ప్రాజెక్టుల గురించి హామీ ఇచ్చి, స్వంత ప్రాజెక్టులలో రుణాలు చెయ్యడమే అన్యాయంగా ఉందన్నారు. అంతేకాకుండా..'అసెంబ్లీ ఎన్నికలను అడ్డు పెట్టుకుని రైతు బంధు ఎగ్గొట్టిన చరిత్ర కేసీఆర్‌ది. ఆయన ఎగ్గొట్టిన రైతు భరోసా నిధులను మా ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతుల ఖాతాలో వేశాం. 2014 నుంచి 2023 డిసెంబర్ వరకు కేసీఆర్ చేసిన రైతు రుణమాఫీ కేవలం రూ.18వేల కోట్లు మాత్రమే. ఇందులో మిత్తికి పోగా నికరంగా ఆయన చేసిన రుణమాఫీ కేవలం రూ.3 వేల కోట్లు మాత్రమే. కానీ మేం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 21వేల కోట్లు రుణమాఫీ చేశాం. మేం రుణమాఫీ చేయలేదంటున్న కేసీఆర్ ఫాం హౌస్ కు వచ్చినోళ్లకు చోద్యం చెప్పుడు కాదు.. అసెంబ్లీకి రా లెక్కలు చెబుతాం.. రైతుల జాబితాతో సహా మేం చేసిన రుణమాఫీ లెక్కలు చూపిస్తాం.. నీకు చిత్తశుద్ధి ఉంటే అసెంబ్లీకి రా.. నీలా ఇచ్చిన హామీలను ఎగ్గొట్టి పంగనామాలు పెట్టిన చరిత్ర నాది కాదు.. ఆయన గంభీరంగా చూస్తున్నడట.. ఎవరిని చూస్తున్నావ్? అచ్చోసిన ఆబోతుల్లా కొడుకు, అల్లుడిని ఊరిమీదకు వదిలిండు. జహంగీర్ పీర్ దర్గాకు, వేములవాడ రాజన్నకు నిధులు ఇస్తానని మోసం చేసినవ్.. పాలమూరును ఎరవేసి ఎండబెట్టిన దుర్మార్గుడు కేసీఆర్.. మాప్రభుత్వంలో రైతులకు రుణమాఫీ జరిగింది, రైతు భరోసానూ ఇస్తున్నం.. మార్చి 31 లోగా రూ.10 వేల కోట్లు రైతు భరోసా వేస్తాం.. భూమిలేని వ్యవసాయ కూలీ కుటుంబానికి ఏడాదికి రూ.12 వేలు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అందిస్తాం.. మొదటి ఏడాదిలోనే 55142 ఉద్యోగ నియామకాలు పూర్తి చేసిన ఘనత మా ప్రభుత్వానిది.. నీ నాయకత్వంపై నీకు నమ్మకం ఉంటే అసెంబ్లీకి రా.. కొడితే బలంగా కొట్టడం సంగతి పక్కకు పెడితే సరిగ్గా నిలబడటం నేర్చుకో.. ట్విట్టర్ లో ఈయనకు లైకులు ఎక్కువ వచ్చాయని చెప్పుకుంటుండు.. పదేళ్లు ముఖ్యమంత్రిగా చేసిన ఆయన సోషల్ మీడియాలో లైకులు వచ్చాయని చెప్పుకుంటుండు అంటే ఆయన మానసిక స్థితి ఎట్లుందో అర్థం చేసుకోండి.. కేసీఆర్ ముందు నీ కొడుకును, అల్లుడిని దారిలో పెట్టుకో.. బీసీ కులగణన, మాదిగ వర్గీకరణపై ఫిబ్రవరి మొదటి వారంలో అసెంబ్లీ పెడుతున్నాం.. పొంకనాలు కొట్టుడు కాదు.. దమ్ముంటే అసెంబ్లీకి రా మాట్లాడుకుందాం.. ఫాం హౌస్ లో ఉన్న కేసీఆర్ కు ప్రజలతో బంధం తెగిపోయింది..

# ప్రపంచంలో మూడో ఆర్థికశక్తిగా భారత్

(మొదటి తరువాయి)

దేశాభివృద్ధి ఫలాలు అందరికీ అందాలన్నదే తమ ఉద్దేశమని చెప్పారు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం సందర్భంగా ఉభయసభలను ఉద్దేశించి రాష్ట్రపతి ముర్ము ప్రసంగించారు. భారత సామాజిక చేతనకు మహాకుంభమేళా నిదర్శంగా నిలుస్తోందన్నారు. దేశాభివృద్ధి కోసం వేగంగా నిర్ణయాలు తీసుకుంటున్నట్లు చెప్పారు. తమ ప్రభుత్వ మూడో టర్మ్‌లో మూడు రెట్ల వేగంతో అభివృద్ధి సాగుతోందని రాష్ట్రపతి తెలిపారు. ఆరంభంలో ప్రయాగ్‌రాజ్‌లోని మహా కుంభమేళాలో జరిగిన తొక్కిసలాట ఘటనపై రాష్ట్రపతి విచారం వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలకు సంతాపం ప్రకటించారు. ఇటీవలే తుదిశ్వాస విడిచిన మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు శ్రద్ధాంజలి ఘటించారు. 'మహా కుంభమేళా జరుగుతున్న సమయంలో పార్లమెంట్ సమావేశాలు ప్రారంభించుకుంటున్నాం. ఇటీవల గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నాం‘ అని రాష్ట్రపతి హర్షం వ్యక్తంచేశారు. బడ్జెట్‌లో రైతులు, మహిళలు, పేదలు, యువతకు ప్రాధాన్యం ఉంటుందని ఆమె తెలిపారు. మూడోసారి అధికారంలోకి వచ్చిన ఎన్డీయే సర్కారు.. గత ప్రభుత్వాల పాలనతో పోలిస్తే మూడు రెట్లు వేగంతో పనిచేస్తోంది. త్వరలో ప్రపంచంలో మూడో ఆర్థికవ్యవస్థగా భారత్ మారనుందని విశ్వాసం వ్యక్తం చేశారు. పేదరిక నిర్మూలన కోసం అనేక పథకాలు అమలుచేస్తున్నాం. 25 కోట్ల మందిని దారిద్ర్యం నుంచి బయటకు తీసుకొచ్చాం. అర్హులందరికీ లబ్ధి చేకూరేలా సంక్షేమ పథకాలను వేగంగా అమలుచేస్తున్నాం అని అన్నారు. మధ్యతరగతి ప్రజల సొంతింటి కలను నెరవేరుస్తున్నాం. అదనంగా మూడు కోట్ల కుటుంబాలకు ఇళ్ల నిర్మాణం కోసం ప్రధానమంత్రి ఆవాస్ యోజనను పొడిగించాం అన్నారు. ఆయుష్మాన్ భారత్ పథకం కింద.. 70 ఏళ్లు పైబడిన ఆరు కోట్ల మంది వృద్ధులకు ఆరోగ్య బీమా అందిస్తోంది. అమృత్ భారత్, నమో భారత్ రైళ్లు ప్రవేశపెడుతున్నాం. విద్యారంగంపై ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారిస్తోంది. యువతకు నూతన ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నాం. నూతన విద్యా విధానంతో ఆధునిక విద్యా వ్యవస్థను ఏర్పాటుచేశాం. సంస్కరణలు వేగవంతం చేశాం. ఒకే దేశం-ఒకే ఎన్నిక, వక్ఫ్ సవరణ బిల్లు అమలు దిశగా సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకున్నాం అని అన్నారు. దేశంలో కార్పొరేట్ సంస్థలకు మహిళలు నాయకత్వం వహిస్తున్నారు. ఒలింపిక్ పతకాలు సాధిస్తూ దేశం గర్వించేలా చేస్తున్నారు. వారి సాధికారకతకు కృషి చేస్తున్నాం. మారుమూల ప్రాంతాల్లో డిజిటల్ సేవల కల్పనలో మహిళలు కీలక పాత్ర పోషిస్తున్నారు. చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు గొప్ప ముందడుగు. నేషనల్ రూరల్ లైవ్లీహుడ్ మిషన్ కింద 91 లక్షలకు పైగా స్వయం సహాయక బృందాలకు సాధికారికత కల్పిస్తున్నాం. 3 కోట్ల మందిని లక్‌పతీ దీదీగా మార్చాలని లక్ష్యంగా పెట్టుకున్నాం అన్నారు. భారత్‌ను గ్లోబల్ ఇన్నోవేషన్ పవర్‌హౌస్‌గా మార్చడమే మా లక్ష్యం. నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్‌ను ప్రారంభించాం. కృత్రిమ మేధ రంగంలో 'భారత ఏఐ మిషన్'ను మొదలుపెట్టాం. భారత్ తన సొంత మానవ సహిత అంతరిక్ష ప్రయోగం గగన్‌యాన్‌ను ప్రయోగించే రోజు ఎంతో దూరంలో లేదు. ఎంఎస్‌ఎంఈలకు క్రెడిట్ గ్యారెంటీ పథకాలు, ఇ-కామర్స్ ఎగుమతి కేంద్రాలు దేశంలో అన్ని రంగాల్లో వ్యాపారాలను ప్రోత్సహిస్తున్నాయి.

## తాను కొడితే మామూలుగా ఉండదు

(మొదటి తరువాయి)

ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ఏడాది పాలనలో ప్రజలు సంతోషంగా లేరన్నారు. గంభీరంగా, మౌనంగా ఈ ప్రభుత్వాన్ని చూస్తున్నానని అన్నారు. తాను ఎన్నో ప్రభుత్వాలను చూశానని.. ఇలాంటి ప్రభుత్వాన్ని మాత్రం చూడలేదన్నారు. ఏడాదిలోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకత వచ్చిందని, కాంగ్రెస్ వాళ్లు కనబడితే జనాలు కొట్టేలా ఉన్నారన్నారు. తాను చెప్పినా ప్రజలు వినలేదని.. అత్యాశకు పోయి కాంగ్రెస్‌కు ఓటేశారన్నారు. రైతుబంధుకు రాం రాం.. దళితబంధుకు జై భీం చెబుతారని తాను ఎన్నికల సమయంలోనే చెప్పానని గుర్తు చేశారు. ఏ ప్రభుత్వం కావాలని కాంగ్రెస్ సోషల్ మీడియాలో ఓటింగ్ పెట్టారన్నారు. ఇప్పుడే మన ప్రభుత్వం రావాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వమే కావాలని ఓట్లు వేశారన్నారు. కాంగ్రెస్ పాలకులు రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాళా తీయించారని ఆరోపించారు. గురుకులాల్లో చదువు అగమ్యగోచరమైందని.. పురుగుల అన్నం పెడుతున్నారని మండిపడ్డారు. తులం బంగారానికి ఆశపడి కాంగ్రెస్‌కు ఓటు వేశారన్నారు. రాబోయే రోజుల్లో విజయం మనదేనన్నారు. మన విజయం తెలంగాణ ప్రజల విజయం కావాలన్నారు. ప్రత్యక్ష పోరాటాలకు బీఆర్‌ఎస్ శ్రేణులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. పోరాటం చేస్తే తప్ప ఈ ప్రభుత్వం దిగిరాదన్నారు. ఫిబ్రవరి నెలాఖరులో భారీ సభ పెడుతామని.. బీఆర్‌ఎస్ శ్రేణులు తరలిరావాలని కోరారు. కాంగ్రెస్ పాలనలో భూముల ధరలు అమాంతం పడిపోయాయని.. రాష్ట్రంలో ప్రాజెక్టులు అక్కడే ఆగిపోయాయని మండిపడ్డారు. సంగమేశ్వర, బసవేశ్వర, కాళేశ్వరం ప్రాజెక్టులను ఎండబెడుతున్నారంటూ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్ని మబ్బులు ఇప్పుడే తొలగిపోయి నిజాలు బయటకు వస్తున్నాయన్నారు. మంచేదో చెడు ఏదో ప్రజలకు తెలుస్తుందన్నారు. మాట్లాడితే ఫామ్ హౌస్.. ఫామ్ హౌస్ అని బద్నాం చేస్తున్నారన్న కేసీఆర్.. ఫామ్ హౌస్‌లో పంటలు తప్ప ఏముంటాయని ప్రశ్నించారు. ఓట్ల కోసం కాంగ్రెస్ ముస్లింలను వాడుకుంటుందన్నారు.

## ఫామ్‌హౌజ్‌లో కేసీఆర్ కుంభకర్ణ నిద్ర

(మొదటి తరువాయి)



ఆంధ్రనేతల దగ్గర డబ్బులు తీసుకోవడం కేసీఆర్‌కు అలవాటుగా మారిందన్నారు. మ్మడి నల్గొండ జిల్లా, పాలమూరుకు నీళ్లు అందించే ఎస్ ఎల్‌బీసీ ప్రాజెక్టు లపై కక్షగట్టి కేసీఆర్ పూర్తి చేయలేదన్నారు. అందుకే అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్పారంటూ... ఇప్పుడు బయటకు వచ్చిన కేసీఆర్?.. దెబ్బ కొడితే లేవలేరు అంటున్నారు ... మేము తిరగబడితే కేసీఆర్, కేసీఆర్ పార్టీ ఉండదని మంత్రి కోమటిరెడ్డి అన్నారు. కొంతమంది బీఆర్?ఎస్? నేతలు ఫోన్ టాపింగ్ కేసులో తప్పించుకొని తిరుగుతున్నారు ... అమెరికా నుంచి ఇండియాకు రావాలంటే భయపడుతున్నారని .. కేసిఆర్ కుటుంబంపై అవినీతి.. అక్రమాలపై అనేక కేసులు ఉన్నాయి . పదేళ్లలో పేదలకు ఇల్లు ఇవ్వకపోగా.. కనీసం ఎన్నికల్లో హామీ ఇచ్చిన పథకాలు అమలు చేయలేదని విమర్శించారు మంత్రి కోమటిరెడ్డి.

# పేదల బాధలను పట్టించుకోని ఆప్

(మొదటి తరువాయి)

పేదోడికి మాత్రం ఇల్లు ఉండాలన్నది తన కల అని చెప్పారు. ఢిల్లీలో పేదల కోసం కేంద్రం నిర్మించిన ఇళ్లను ఆప్ కేటాయించడం లేదని కోట్ల రూపాయలతో శీష్‌మహల్‌ను నిర్మించుకున్నవారికి పేదల బాధ అర్థంకాదని ధ్వజమెత్తారు. పేదల సొంతింటి కల నెరవేరాలంటే ఢిల్లీలో బీజేపీ ప్రభుత్వం రావాలని ఆకాంక్షించారు. తమ రాజకీయ ప్రయోజనాలు నెరవేర్చుకోవడానికి దేశ రాజధాని ఆప్‌కు ఏటీఎంలా మారిందని విమర్శించారు. ఢిల్లీలో ఉన్న మహిళలంతా బ్యాంక్ ఖాతాతో ఫోన్ నెంబర్ లింక్ చేయాలని కోరారు. బీజేపీ ప్రభుత్వం ఏర్పడగానే ఖాతాలో డబ్బు జమ అయిన సందేశాన్ని అందుకుంటారన్నారు. బీజేపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తొలి మంత్రివర్గ సమావేశంలో మహిళల బ్యాంక్ ఖాతాల్లో రూ.2,500 పథకంపై నిర్ణయం ఉంటుందని మోడీ స్పష్టం చేశారు. దేశ రాజధాని ఢిల్లీలో జరుగుతున్న ఎన్నికల పోరు తుది అంకానికి చేరుకుంది. మరో మూడు రోజుల్లో ప్రచారం ముగియనుంది. ఫిబ్రవరి 5న పోలింగ్ జరగనుంది. ఎన్నికల ఫలితాలు మాత్రం ఫిబ్రవరి 8న విడుదల కానున్నాయి. ప్రధానంగా ఆప్, బీజేపీ, కాంగ్రెస్ మధ్య ప్రధాన పోటీ నెలకొంది.

## కేసీఆర్ ఫామ్‌హౌజ్ వీడి అసెంబ్లీకి రావాలి

(మొదటి తరువాయి)

కేసీఆర్‌ను అసెంబ్లీకి రావాలని సవాల్ విసిరారు. అసెంబ్లీకి రాకుండా ఎక్కడికి పోతాడో చూద్దామని అన్నారు. అసెంబ్లీకి వస్తే అప్పుడు మాట్లాడతామని అన్నారు. శుక్రవారం తెలంగాణ సచివాలయంలో మీడియాతో చిట్‌చాట్ చేశారు. ఈ ఏడాది కాలంలో నల్గొండ, కరీంనగర్ బీఆర్‌ఎస్ సభల్లో కూడా.. ఈరోజు మాదిరిగానే గంభీర ప్రకటనలే చేశారు. ఆ తర్వాత ఏమయ్యారో అందరికీ తెలిసిందేనని అన్నారు.ప్రతిపక్షనేతగా అసెంబ్లీ ముఖం చూడని వ్యక్తి తన ఉనికిని చాటుకోవడానికి, తానున్నానని చెప్పుకోవడానికి తుపాకీ రాముడిలా, పిట్టల దొర మాదిరి మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. 13 నెలల పాటు ఫామ్ హౌస్‌కే పరిమితమై ఇంతకాలం మౌనంగా ఉన్నానని ఇప్పుడేదో అంటే సరిపోదన్నారు. ప్రతిపక్ష నాయకుడంటే ప్రజల్లో తిరగాలని చెప్పారు. ప్రజా సమస్యలు అసెంబ్లీలో ప్రస్తావించాలని అన్నారు. వర్షాలు వచ్చినా.. వరదలు వచ్చినా కనీసం ప్రజలను పరామర్శించలేదని.. ఫామ్ హౌస్ దాటలేదని మండిపడ్డారు. అధికారంలో ఉన్నప్పుడు సచివాలయానికి కూడా రాలేదని గుర్తుచేశారు. ప్రతిపక్ష నేతగా ఏడాది నుంచి అసెంబ్లీకి ఎందుకు రాలేదని ప్రశ్నించారు. ప్రజల్లోకి రాలేదని చెప్పారు. కేసీఆర్ జీవితమంతా ఫామ్ హౌసే అని విమర్శించారు. ప్రజలు అత్యాశకు పోయి కాంగ్రెస్ కు ఓటేశారని కేసీఆర్ వ్యాఖ్యలు నాలుగు కోట్ల మంది తెలంగాణ ప్రజలను అవమానించేలా ఉన్నాయని మండిపడ్డారు. ప్రజా తీర్పును అగౌరవ పరుస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రజలన్నా.. ప్రజాతీర్పు అన్నా కేసీఆర్‌కు ఏనాడూ గౌరవం లేదని చెప్పారు. పదేళ్లు అధికారం ఇచ్చిన ప్రజలకు ఓడిపోయిన తర్వాత ఈ రోజు వరకు కూడా కనీసం కృతజ్ఞత తెలపలేదని చెప్పారు. రాష్ట్రంలో ఉచిత కరెంట్ తెచ్చిందే కాంగ్రెస్. చరిత్ర ప్రజలకు తెలియదా. నీవంటున్న గురుకులాలను సందర్శిద్దామా. మాతో వస్తారా. నీవెక్కడికంటే అక్కడికి రావడానికి మేము సిద్ధంగా ఉన్నాం. అ÷-దదె గదుల్లో పెట్టి విద్యార్థులను నానా ఇబ్బందులకు గురిచేసిన మీరా మాట్లాడేది. రైతుల రుణమాఫీ కోసం రూ.20 వేల కోట్లు ఇచ్చిన సంగతి కళ్లకు కనిపించడం లేదా..? అభివృద్ధి మీద చర్చకు సిద్ధమా..? ఏదైనా మాట్లాడితే దానికొక ప్రాతిపదిక ఉండాలి. ముస్లింలను కాంగ్రెస్ వాడుకుంది అంటున్నావు. వాడుకుని వదిలేసే చరిత్ర కేసీఆర్‌ది‘ అని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తీవ్ర విమర్శలు గుప్పించారు.

## రాష్ట్రపతి ముర్ముపై సోనియా అసహజ వ్యాఖ్యలు

(మొదటి తరువాయి)

ధీటుగా అదే రేంజ్‌లో సెటైరికల్‌గా రాష్ట్రపతి కార్యాలయం కౌంటర్ ఇచ్చింది. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పార్లమెంట్లో చేసిన ప్రసంగంపై సోనియా గాంధీ వ్యాఖ్యలు దురదృష్టకరం. ఆమె వ్యాఖ్యలు పూర్తిగా ఖండించదగినవి. రాష్ట్రపతి ప్రసంగంపై సోనియా గాంధీది పూర్ టేస్ట్ అంటే పేలవమైన అభిరుచి అంటూ రాష్ట్రపతి కార్యాలయం కౌంటర్ ఇచ్చింది. సోనియా కామెంట్స్‌కు ఏకంగా రాష్ట్రపతి ఆఫీస్ రియాక్ట్ కావడం దేశ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. పార్లమెంట్ సమావేశాల నేపథ్యంలో శుక్రవారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పార్లమెంట్ ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ క్రమంలోనే రాష్ట్రపతి ప్రసంగంపై సోనియా గాంధీ స్పందించారు. పార్లమెంట్ ప్రాంగణంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ.. 'ప్రసంగం చివరికి రాష్ట్రపతి చాలా అలసిపోయారు. ఆమె మాట్లాడలేకపోయింది. అంతగా చదవాల్సింది కాదు. పూర్ థింగ్' అంటూ ప్రెసిడెంట్ స్పీచ్ తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. సోనియా వ్యాఖ్యలపై బీజేపీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ట్యాక్స్ ఫ్రీ రాష్ట్రంగా సిక్కిం

(మొదటి తరువాయి)

ఫిబ్రవరి 1వ తేదీన బడ్జెట్ ప్రవేశ పెట్టనున్నారు. టాక్స్ శ్లాబ్‌లు, మినహాయింపులపై ఎలాంటి ప్రకటన వస్తుందోనని ప్రజలు ఉత్కంఠగా ఎదురు చూస్తున్నారు. అయితే, ఆదాయ పన్ను గురించి పట్టింపే లేని రాష్ట్రం మన దేశంలోనే ఒకటి ఉంది. ఎందుకంటే, ఆ రాష్ట్రంలో ఆదాయ పన్ను 100శాతం రద్దయింది. ఆ రాష్ట్రం.. 'సిక్కిం' ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ వరుసగా ఎనిమిదో బ్జడెట్ సమర్పణకు సిద్ధమయ్యారు, ఫిబ్రవరి 01 శనివారం రోజున కేంద్ర బ్జడెట్ 2025ను సమర్పిస్తారు. ఈ నేపథ్యంలో, భారతదేశంలోని ఏకైక పన్ను రహిత రాష్ట్రమైన సిక్కిం ఇప్పుడు హెడ్‌లైన్స్‌లోకి వచ్చింది. ఆదాయ పన్ను చట్టంలోని ఆర్టికల్ 371(ఈ) కింద, సిక్కిం నివాసితులు పూర్తి ఆదాయ పన్ను మినహాయింపును పొందుతారు. 1975లో, ఇండియన్ యూనియన్‌లో సిక్కిం రాష్ట్రం విలీనమైన సమయంలో, భారత ప్రభుత్వంతో ఈ రాష్ట్రం ప్రత్యేక ఒప్పందం చేసుకుంది. ఆ ఒప్పందం ప్రకారం సిక్కిం ప్రజలకు పన్ను చెల్లింపు నుంచి మినహాయింపు లభించింది. ఈ ప్రత్యేక హక్కు అక్కడి ప్రజల ఆదాయాన్ని పెంచుతోంది .. పెట్టుబడులను ఆకర్షిస్తోంది. భారతదేశంలోని మిగిలిన ప్రాంతాల మాదిరిగా కాకుండా, సిక్కిం నివాసితులు ఆదాయ పన్ను నుంచి 100 శాతం మినహాయింపు పొందారు, రూ.కోట్ల సంపాదించినా ఒక్క రూపాయి కూడా పన్ను కట్టక్కరలేదు. ఈ పన్ను రహిత ప్రత్యేకత సిక్కిం ఆర్థిక వృద్ధిని వడివడిగా నడిపిస్తోంది. పర్యాటకం, వ్యవసాయం / చిన్న వ్యాపారాలకు ప్రయోజనం చేకూరుస్తోంది. సిక్కిం సబ్జెక్ట్స్ రెగ్యులేషన్ 1961 కింద 'సిక్కిమీస్' గా గుర్తింపు పొందిన అందరు వ్యక్తులు.. తాము సంపాదించే వడ్డీ రాబడి, డివిడెండ్‌లతో సహా ప్రతి రూపాయి ఆదాయంపైనా పూర్తి పన్ను మినహాయింపు పొందుతారు. సిక్కిం ప్రజలకు లభించే ఈ ప్రత్యేక హక్కుకు భద్రత కూడా కల్పించారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 371 (ఈ) / ఆదాయ పన్ను చట్టం 1961లోని సెక్షన్ 10 ద్వారా ఈ మినహాయింపునకు రక్షణ ఏర్పాటు చేశారు.

# సంపాదకీయం

## ట్రంప్, మోదీ 'మంచి' స్నేహితులు కాగలరా?

అబ్‌కీ బార్ ట్రంప్ సర్కార్' అని సెప్టెంబర్ 2019లో టెక్సాస్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఉద్ఘోషించారు. నాటి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 2020లో జరగనున్న అధ్యక్ష పదవీ ఎన్నికలలో కచ్చితంగా విజయం సాధిస్తారనే తన విశ్వాసాన్ని మోదీ అలా సుదృఢంగా వ్యక్తం చేశారు. కొద్ది నెలల అనంతరం ఫిబ్రవరి 2020లో అహ్మదాబాద్‌లో 'నమస్తే ట్రంప్' అనే ఒక బృహత్తర బహిరంగ కార్యక్రమంలో కూడా మోదీ అదే విశ్వాసాన్ని మళ్లీ వ్యక్తం చేశారు. 'అబ్ కీ బార్ ట్రంప్ సర్కార్' అనేది ఒక తప్పుడు అభిప్రాయం. ఔచిత్య రహితంగా అత్యుత్సాహంతో బహిరంగపరిచిన ఒక పొరపాటు నిర్ణయం. కనుకనే 2020 నవంబర్‌లో అమెరికా అధ్యక్ష ఎన్నికల ఫలితం మోదీని దిగ్భ్రాంతి పరిచింది. డొనాల్డ్ ట్రంప్ ఆ ఎన్నికలలో అనూహ్యంగా ఓడిపోయారు. గత నాలుగేళ్లుగా వాషింగ్టన్‌లో 'అబ్ కీ బార్ బైడెన్ సర్కార్' అనే భావన బలంగా ఉన్నది. నవంబర్ 2024 అధ్యక్ష ఎన్నికలలో ట్రంప్ అనూహ్యంగా భారీ మెజారిటీతో గెలిచారు. మరి 2019%–%20లో ట్రంప్, మోదీ మధ్య వర్ధిల్లిన స్నేహ సంబంధాలు పునరుజ్జీవమవుతాయా అన్నది ఇప్పుడు మన ముందున్న ప్రశ్నఅమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో ఇటీవల టెలిఫోన్‌లో జరిపిన ఉభయ కుశలోపరిలో ట్రంప్‌ను తన 'ప్రియమైన స్నేహితుడు'గా మోదీ అభివర్ణించారు. శక్తిమంతులైన ఈ నాయకులు ఇరువురూ జనాలను ఆకట్టుకోవడంలో సాటిలేని ఘనాపాటీలు అనడంలో సందేహం లేదు. వారి వ్యవహారశైలులు అప్పుడప్పుడు ఆశ్చర్యకరంగా ఒకే తీరులో ఉండడం పరిపాటి. జనాకర్షక నినాదాల ప్రాధాన్యం, ఉపయుక్తతను ఇరువురూ బాగా అర్థం చేసుకున్నవారే. అటువంటి నినాదాలతో బాగా లబ్ధి పొందినవారు కూడా. 'మేక్ అమెరికా గ్రేట్ ఎగైన్' అనేది ట్రంప్ నినాదం కాగా 2047 నాటికి వికసిత్ భారత్‌కు దారితీసే 'అమృత్ కాల్'ను సృష్టిస్తానని నరేంద్ర మోదీ వాగ్దానం చేశారు. కాలం చెల్లిన ఉదారవాద రాజకీయాలపై మితవాద జాతీయవాదం విజయానికి ప్రతినిధులుగా మోదీ, ట్రంప్‌లను వారి అభిమాన గణాలు భావిస్తున్నాయి. గత కాలం ల్యూటెన్స్ కులీన వర్గాల ప్రాబల్యాన్ని మోదీ దెబ్బతీయగా వాషింగ్టన్ సంప్రదాయ పాలక వర్గాల ప్రాబల్యానికి ట్రంప్ విఘాతం కలిగించారు. వలసకారులకు వ్యతిరేకంగా ట్రంప్ గర్జనలు, భారతీయ ముస్లింలను 'అంతర్గత శత్రువులు'గా పరిగణించే మోదీ మద్దతుదారులలో పూర్తిగా ప్రతిధ్వనించాయి. వలసకారులను నిరోధించేందుకు సరిహద్దుల్లో గోడలు నిర్మించాలని ట్రంప్ మద్దతుదారులు కోరుతుండగా మసీదుల స్థానంలో ఆలయాలను నిర్మించేందుకు మోదీ అనుయాయులు ప్రయత్నిస్తున్నారు. ఒక 'శాశ్వత' శత్రువు కోసం అన్వేషణ అటు ట్రంప్, ఇటు మోదీ మద్దతుదారులను సమ్మోగ్ధం చేస్తోంది, కార్యనిమగ్నులనూ చేస్తోంది. ట్రంప్%–%మోదీల మధ్య సమాంతరాలను అత్యుక్తులుగా చెప్పుకోనవసరం లేదు. నిజం చెప్పాలంటే వారి మధ్య సదృశాల కంటే వ్యత్యాసాలే ఎక్కువ. ఇరువురి రాజకీయ ప్రస్థానాలు చాలా భిన్నమైనవి. మోదీ ఒక అర్ధ శతాబ్ది కాలంగా రాజకీయాలలో ఉన్నారు. ఆరెస్సెస్ ప్రచారక్‌గా ప్రారంభమై క్రమంగా రాజకీయ సోపానాలను అధిరోహించి ప్రధానమంత్రి పదవికి చేరుకున్నారు. మోదీకి భిన్నంగా ట్రంప్ ఒక విజయవంతమైన వ్యాపారి. బీజేపీ శ్రేణుల నుంచి మోదీ ప్రభవించగా ట్రంప్ రిపబ్లికన్ పార్టీ అధ్యక్ష పదవీ అభ్యర్థిత్వాన్ని సర్వోత్కృష్టుడైన 'బయటి వ్యక్తి'గా కైవసం చేసుకున్నారు. మోదీ తనను తాను ఒక హిందూత్వ యోధుడుగా తీర్చిదిద్దుకున్నారు. లావాదేవీలు, ఒప్పందాల విషయంలో అనితరసాధ్యుడైన నేర్పరిగా ట్రంప్ ప్రసిద్ధి పొందారు. మోదీలో భావజాల అభినివేశం పరిపూర్ణంగా ఉండగా ట్రంప్‌లో వ్యాపార కాంక్షలు ఆయన స్వాభావిక ప్రవృత్తిగా ఉండడం కద్దు. ఈ నాయకులిరువురూ వ్యక్తి పూజను ప్రోత్సహించినవారే. ఇరువురిలోను స్వానురాగ ప్రవృత్తి అమితంగా ఉంది. మోదీ తన పదేళ్ల ప్రధాన మంత్రిత్వ కాలంలో తరచు అధికార రాజకీయాల సంప్రదాయ సూత్రాలకు విరుద్ధంగా వ్యవహరించి భారత రాజకీయాలపై తనదైన ముద్ర వేశారు. అప్పుడప్పుడూ తన ప్రత్యర్థులను ఆత్మరక్షణలోకి నెట్టివేసేందుకు దిగ్భ్రాంతికరమైన నిర్ణయాలు తీసుకున్నారు. తద్వారా ప్రత్యర్థులను భయోత్పాతానికి గురిచేశారు. 2016లో పెద్దనోట్ల రద్దు అటువంటి చర్యే. నల్లధనాన్ని సంపూర్ణంగా నిర్మూలించే పేరిట ఆయన ఆ నిర్ణయం తీసుకున్నారు. విధాన నిర్ణయాల రూపకల్పన ప్రక్రియను చాలవరకు కేంద్రీకృతం చేసినప్పటికీ రాజకీయ ఔచిత్య లక్షణరేఖను మోదీ ఎన్నడూ ఉల్లంఘించలేదు. ఒక పొరుగుదేశాన్ని బెదిరించేందుకు అర్ధరాత్రి సమయంలో మోదీ ట్వీట్ చేయడమనేది ఎన్నడూ జరగలేదు. ఆయన ఆ విధంగా వ్యవహరించడమనేది ఎప్పటికీ జరగని పని అని కూడా నిశ్చితంగా చెప్పవచ్చు. మోదీకి భిన్నంగా ట్రంప్ నిత్యం ఆమోదయోగ్యమైన రాజకీయ ప్రవర్తనా నియమాలకు విరుద్ధంగా వ్యవహరించడం పరిపాటి. అధ్యక్ష పదవీ బాధ్యతలు చేపట్టిన వారం రోజుల్లోనే ఆయన ఎన్నో కటువైన ప్రకటనలు చేశారుబీ తీవ్ర పర్యవసానాలకు దారితీసే ఎగ్జిక్యూటివ్ ఉత్తర్వులు జారీ చేశారు. అవన్నీ తన ప్రత్యర్థులు, వ్యతిరేకులను గందరగోళపరిచేందుకు, వారిని సవాల్ చేసేందుకు ఉద్దేశించినవేనని మరి చెప్పనవసరం లేదు. అమెరికా అధ్యక్షుడిది అద్వితీయమైన వైయక్తిక వ్యవహారశైలి. రాజకీయ విజ్ఞతకు అందులో స్థానం లేదు. ఎవరేమనుకున్నా ట్రంప్ లెక్క చేయరు. తాను చేయాలనుకున్నది చేసి తీరుతారు. తన నిర్ణయాలకు, చర్యలకు విస్తృత స్థాయిలో ఆమోదం పొందేందుకు మోదీ తప్పక ప్రయత్నిస్తారు. స్వచ్ఛ భారత్ ప్రచారానికి లోగోగా వినియోగించుకునేందుకు మహాత్మాగాంధీ కళ్లజోడును ఎంపిక చేసుకోవడమే అందుకొక నిదర్శనం. ట్రంప్‌కు తన స్వదేశ గతంతో తాదాత్మ్యత లేదు. చరిత్ర గురించిన ఆయన దృష్టి స్వయం ప్రతిష్ఠకు మాత్రమే పరిమితమయింది.

## బడ్జెట్ అంటే.....ప్రజల నడ్డి విరచడమేనా ?

బడ్జెట్ అంటే పన్నులతో పీక్కు తినడం అన్న భావన రూఢీ అయ్యింది. ఎక్కడి నుంచి ఏ రూపంలో ఎంత వసూలు చేయవచ్చో అన్న లెక్కలు కట్టి..దానికి కొంత జోడించి...కొన్ని పనులను కొంత కేటాయింపులు చేసి చూపడమే బడ్జెట్. ఈ లెక్కల ప్రకారం వచ్చే ఆదాయానికి, చెల్లించే ఖర్చులకు లెక్కల పొంతన కుదరాలి. నిజానికి ప్రజల నుంచి పన్నుల రూపంలో వసూలు చేసిన మొత్తాన్ని దేశాన్ని నడపడానికి ఉపయోగించాలి. జీతాలు, ఆస్పత్రులు, విద్యా, రైలు, రోడ్డు తదితర అభివృద్ధి పనులకు వినియోగించాలి. అంతేగానీ ఉచితపథకాలతో దుబారా చేయరాదు. పన్నులు కూడా హేతుబద్దంగా ఉండాలి. ప్రజల నడ్డి విరిచేలా పన్నులు ఉంటే...వారు పన్నులు కట్టలేని దుస్థితి ఏర్పడుతుంది. ఇకపోతే ప్రజలు సంపాదించుకున్న డబ్బుల్లో నేరుగా 30 శాతం ప్రభుత్వం లాగేసుకుంటుంది. ఉద్యోగుల నుంచి కూడా టిడిఎస్ ద్వారా నేరుగా లాగేసుకుంటుంది. అంటే మనం ఎంత సంపాదించినా ముందుగా 30శాతం బొక్క పెట్టుకోవాల్సిందే. అలాగే మనం పెట్టుకునే ఖర్చులకు లెక్కలు చెప్పుకోవాలి. ఇలా ఏటా మన సంపాదన నుంచి కాబూలీవాల వడ్డీలాగా చెల్లించుకోవాల్సిందే. తేడా వస్తే ప్రభుత్వం వారు దాడి చేసి, కేసులు పెట్టి వేధించే అవకాశాలు కూడా ఉన్నాయి. ఇలా మన ఆర్థిక చట్టం నిర్దేశించుకున్నాం. అందుకే ఇన్‌కమ్ ట్యాక్స్ అనగానే ఉద్యోగులు, వ్యాపారులు భయపడుతుంటారు. నిజానికి ఇలాంటి భయాలు లేని ఆదాయపు చట్టం రావాలి. పెరుగుతున్న ధరల నేపథ్యంలో వాటిని ఎలాగే కంట్రోల్ చేయడం లేదు. కనీసం పన్నుల భారం అయినా తగ్గుతుందా అంటే అదీ ఉండడం లేదు. కట్టిన డబ్బులతో అధికారంలో ఉన్న నేతలు వారి జల్సాలకు ఎక్కువగా వినయోగిస్తున్నారు. మంత్రులు, ప్రధాన మంత్రి, ముఖ్యమంత్రి, రాష్ట్రపతి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపిలకు కూడా మనం చెల్లించే పన్నుల నుంచే జీతభత్యాలు చెల్లించాలి. ఉద్యోగులకు కూడా జీతాలు, పెన్షన్లు కూడా ఇందులో నుంచే ఇవ్వాలి. ఇవి గాకుండా దేశంలో ఏ పని చేపట్టాలన్నా ఇందులో నుంచే ఖర్చు చేయాలి. ఇవన్నీ సమతూకం పాటించేలా, లెక్కలు బేరీజు వేసుకుని బడ్జెట్ రూపొందిస్తారు. ఈ క్రమంలో దేశ ప్రజలు ఎంతగానో ఎదురుచూస్తున్న బడ్జెట్ సమావేశాలు ప్రారంభం అయ్యాయి. శుక్రవారం రాష్ట్రపతి ప్రసంగంతో బడ్జెట్ సమావేశాలు ప్రారంభం అయ్యాయి. ఫిబ్రవరి 1న అంటే శనివారం ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ వరసగా 8వ సారి బడ్జెట్ ప్రవేశపెట్టబోతున్నారు. ఈ సందర్భంగా ప్రతి ఏటాలాగానే పేద, మధ్యతరగతి ప్రజలు తమకు చేకూరే లబ్ది గురించి ఎంతో ఆశగా ఎదురుచూస్తున్నారు. అయితే చాలా మందికి బడ్జెట్ లెక్కలు పెద్దగా అర్థం కావు. బడ్జెట్‌లో దేనికి పెంచారు..దేనికి తగ్గించారు అని చూస్తుంటారు. సిగరెట్లు, మద్యం వంటి వాటికి ఏటా పన్నుపోటు




తప్పదు. ఎలక్ట్రానిక్స్ తదితర దిగుమతి వస్తువలపైనా సుంకాలు పెంచుతూనే ఉంటారు. ఇలా పత్రికల్లో వచ్చిన, లేదా టీవీల్లో వచ్చిన వార్తల ఆధారంగా ప్రజలు బడ్జెట్ గురించి బేరీజు వేసుకుంటారు. తమ జేబులకు ఎంత చిల్లు పడబోతున్నదో లేక్కలేసుకుంటారు. స్థూలంగా చెప్పాలంటే బడ్జెట్ ఇదే. కొన్ని ప్రధాన అంశాలపై దృష్టి పెట్టగలిగితే బ్జడెట్ గురించి తెలుసుకునే అవకాశం లభిస్తుంది. వాటిలోని గణాంకాలను అర్థం చేసుకోగలిగితే ఆర్థిక వ్యవస్థను ముందుకు తీసుకెళ్లేందు కు దేనిపై దృష్టి పెట్టాలో అర్థమవుతుంది. రుణాలు కాకుండా ప్రభుత్వ మొత్తం ఖర్చులు దాని ఆదాయాన్ని మించిపోయినప్పుడు ఆర్థికలోటు ఏర్పడుతుంది. అప్పులు తెచ్చి వాటిని భర్తీ చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తుంటుంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ 2024 నుంచి మార్చి 2025 వరకూ ఉంటుంది. ఇందులో రాబడి ఎంత..ఖర్చులు ఎంత అన్నది లెక్కలు వేస్తారు.బడ్జెట్లో ఆర్థికలోటును జీడీపీలో 4.9 శాతంగా కేంద్ర ప్రభుత్వం అంచనా వేసింది. దీంతో వచ్చే ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఆర్థిక

లోటుపై కేంద్రం ఏం చెప్తుందోనని మార్కెట్ వర్గాలు ఆసక్తిగా ఎదరుచూస్తున్నాయి. అంవటే ఈ లోటు ఎలా పూర్తి చేస్తారన్నదే ఇక్కడ ప్రశ్న. అందుకు పన్నులు వేయడం వంటివి ప్రధానంగా ఉంటాయి. కేంద్ర ప్రభుత్వం తన ఆర్థిక లోటును తీర్చుకునేందుకు పలు రకాలుగా రుణాలు సేకరిస్తుంది. 2024–25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి కేంద్రం స్థూల రుణ బడ్జెట్ రూ. 14.01 లక్షల కోట్లుగా ఉంది. కాగా, వచ్చే ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన స్థూల రుణ బ్జడెట్ గురించి మార్కెట్ వర్గాల్లో ఆసక్తి నెలకొంది. కేంద్రం పన్నుల ద్వారా ప్రభుత్వ నిర్వహణకు అవసరమయ్యే ఆదాయం సమకూర్చుకుంటుంది. 2024–25 బ్జడెట్‌లో స్థూల పన్ను ఆదాయాన్ని రూ.38.40 లక్షల కోట్లుగా కేంద్ర ప్రభుత్వం అంచనా వేసింది. దీంట్లో ప్రత్యక్ష పన్నుల ద్వారా రూ.22.07 లక్షల కోట్లు, పరోక్ష పన్నుల ద్వారా రూ.16.33 లక్షల కోట్లు వస్తాయని అంచనా వేశారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మూలధన వ్యయం రూ.11.1 లక్షల కోట్లుగా కేంద్రం అంచనా వేసింది. అయితే లోక్‌సభ ఎన్నికల సందర్భంగా 2024 మొదట్లో ఖర్చులు బాగా నెమ్మదించాయి. దీనికి ఎన్నికల కోడ్ కారణమనే చెప్పొచ్చు. కాగా, 2025–26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి బడ్జెట్లో మూలధన వ్యయం ప్రకటనపై ఉత్కంఠ నెలకొంది. ఈ ఏడాది కేంద్రం వివిధ పథకాలు, అభివృద్ధి పనుల కింద ఎంత ఖర్చు చేయనుందో బడ్జెట్ సమావేశాల్లో తెలియనుంది. 2024లో సాధారణ ప్రభుత్వ రుణం– జీడీపీ నిష్పత్తి 85 శాతం ఉండగా.. అందులో ఒక్క కేంద్ర ప్రభుత్వ రుణమే 57 శాతంగా ఉంది. నిర్మలా సీతారామన్ 2024–25 బడ్జెట్ ప్రసంగంలో 2026–27 నుంచి జీడీపీలో ద్రవ్యలోటు తగ్గించేందుకు నిరంతరం ప్రయత్ని స్తామని చెప్పిన విషయం తెలిసిందే. స్తు, సేవల పన్ను అంటే జీఎస్టీ 2024–25 ఆర్థిక సంవత్సరంలో రూ.10.62 లక్షల కోట్లకు చేరుకుంటుందని అధికార వర్గాలు అంచనా వేశాయి. కావున 2025–26 ఆర్థిక సంవత్సరానికి జీఎస్టీ రాబడి భారీగానే ఉంటుందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. భారతదేశ జీడీపీ వృద్ధి రేటును ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి 10.5 శాతంగా కేంద్రం అంచనా వేసింది. కాకపోతే వాస్తవ జీడీపీ వృద్ధి 6.4 శాతంగా ఉంటుందని ఆర్థిక పండితులు చెబుతున్నారు. అయితే జిఎస్టీ పన్నులు తలకు మించిన భారంగా ఉన్నాయి. హెల్త్ ఇన్సూరెన్స్, జనరల్ ఇన్సూరెన్స్ లాంటి వాటిపైనా 18శాతం జిఎస్టీ విధించడం వల్ల సామాన్యులు గగ్గోలు పెట్టినా కేంద్రం పట్టించుకోలేదు. మొత్తంగా పన్నుల హేతుబ్దీకరణతో పాటు, ఖర్చులు తగ్గించుకునే ప్రయత్నం చేసినప్పుడే ప్రజలకు ఊరట కలుగుతుంది. అలాగే ధరల స్థిరీకరణకు చర్యలు కూడా అవసరం. ఈ రకమైన చర్యలు లేకుండా ఏ ప్రభుత్వం ఉన్నా ప్రజలకు ఒనగూరే ప్రయోజనం ఉండదు.

## అమిత్‌షా కల ఫలిస్తుందా?

ఛత్తీస్‌గఢ్ ఎన్‌కౌంటర్ల నేపథ్యంలో భారత కేంద్ర హెూం మంత్రి అమిత్ షా 'మావోయిస్టు రహిత భారత్ అనే స్వప్నం సాకారమవుతోంది' అని ప్రకటించారు. గరియాబంద్ ఎన్‌కౌంటర్ తర్వాత దేశంలో 'మావోయిస్టు ఉద్యమం కొనఊపిరితో ఉంద'ని అన్నారు. ఈ మాటలన్నీ మావోయిస్టు ఉద్యమానికి, భారత ప్రభుత్వానికి మధ్య రాజకీయార్థిక రంగంలో, భావజాల సాంస్కృతిక రంగాల్లో జరుగుతున్న సంఘర్షణకు వ్యక్తీకరణ మాత్రమే. అసలు ఎన్‌కౌంటర్ ఘటనలే ఆ సంఘర్షణ వ్యక్త రూపాలు. రాష్ట్రాల్లో ఏ పార్టీ అధికారంలో ఉన్నా సరే మావోయిస్టు ఉద్యమ అణచివేతను కేంద్రమే చూసుకుంటోంది. ఇంతకు ముందు ఛత్తీస్‌గఢ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి ఆదివాసీ ప్రాంతాల మీద వైమానిక దాడులు చేశాయి. ప్రజల మీద రాకెట్ లాంచర్లను ప్రయోగించాయి. దేశ సరిహద్దుల్లో ఉండే సైనిక బలగాలు ఛత్తీస్‌గఢ్ అడవులకు చేరుకున్నాయి. అత్యాధునిక సాంకేతికతను వాడి విప్లవకారుల కదలికలు తెలుసుకొని వేల సంఖ్యలో భద్రతా బలగాలు చుట్టుముట్టి కాల్చేశాయి. ఈ విడత ఆ రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చింది. అణచివేత మరింత తీవ్రమైంది. మామూలుగా ప్రభుత్వాలు రాజ్యాంగబద్ధంగా నడుచుకోవాలని కోరుకుంటాం. సంక్షేమ బాధ్యతలు నిర్వర్తించాలని ఆశిస్తాం. కానీ భారత రాజ్యం, కార్పొరేట్ పెట్టుబడి కలిసి కొనసాగుతున్నాయి. వనరుల మీద, మానవుల శ్రమశక్తి మీద అధికారం ఉన్న కార్పొరేట్ వర్గపు రాజకీయార్థిక సామాజిక సాంస్కృతిక ప్రయోజనాలన్నీ భారత రాజ్యంలో ప్రతిఫలిస్తున్నాయి. అడవులను, గనులను, సముద్ర తీరాలను, ప్రభుత్వ రంగ



సంస్థలను, ప్రజల ఆస్తులను అదాని, అంబానిలాంటి కార్పొరేట్లకు ఇచ్చేస్తున్నారు. ఈ పాలనా విధానాలు, చట్టాలు, వాటి అమలు కోసం చేస్తున్న సైనిక చర్యలు అన్నీ కార్పొరేట్ రాజ్యపు సారభూత వ్యక్తీకరణలు. సనాతన, సామ్రాజ్యవాద మేలు కలయికగా ఈ వ్యవస్థను యథాతథంగా ఉంచడం రాజ్యం అసలు లక్ష్యం. కార్పొరేట్ దోపిడీని, సనాతనత్వంలోని హింసా పీడనలను బలోపేతం చేయడం బీజేపీ ఆశయం. ఇది ఇట్లా ఉంటూనే చాలా మార్పులు రావచ్చు. అవన్నీ పాత అసమానతలను నిలబెట్టి, కొత్త అసమానతలు తీసుకొచ్చేవే. మావోయిస్టు ఉద్యమంతో భారత రాజ్యానికి అక్కడ పేచీ ఉన్నది. ఫాసిజానికి మిగతా అన్ని ప్రజాతంత్ర ఉద్యమాల మీద ఆగ్రహం ఉన్నప్పటికీ మావోయిస్టు ఉద్యమంలోని మిలిటెన్సీ, త్యాగనిరతి, విశాలమైన ప్రాపంచిక దృక్పథం, ముఖ్యంగా మానవ జీవితాన్ని సరికొత్తగా నిర్మించగల భవిష్యత్ దర్శనం దానికి చుక్కెదురు. పార్లమెంటరీ పార్టీలన్నిటినీ ఓడించేశక్తి దానికి ఉన్నదని గత మూడు సాధారణ ఎన్నికల్లో రుజువైంది. బీజేపీ మీద కొద్దిపాటి వ్యతిరేకత వ్యక్తమైనా మొత్తం మీద సానుకూలంగానే ఉన్నది. దేశంలో ఫాసిస్టులకు అంకెకు రాని ఒకే ఒక శక్తి మావోయిస్టు ఉద్యమం. అది ఆ ఉద్యమ ప్రాపంచిక దృక్పథంలో ఉన్నది. భావజాలంలో ఉన్నది. దాని రాజకీయ కార్యక్రమం వల్లే అనేక సమస్యలపై పోరాటాలు చేయగలుగుతున్నది. వివిధ పోరాట ప్రవాహాలకు ప్రేరణనిస్తున్నది. వాటికి ఉమ్మడి స్వభావాన్ని ఇస్తున్నది. సారాంశంలో రాజ్యాంగ పరిధిలో, దానికి బైటా జరుగుతున్న ప్రజా ఉద్యమాలు కార్పొరేటీకరణకు ప్రతిబంధకంగా తయారయ్యాయి. ఈ ఉద్యమాలు సనాతన భావజాలానికి వ్యతిరేకంగా హేతు వికాసానికీ తోడ్పడుతున్నాయి. ఫాసిస్టు పునాదుల మీద విప్లవోద్యమ ప్రత్యక్ష, పరోక్ష నాయకత్వంలో, ప్రభావాలతో ఉద్యమాలు జరుగుతున్నాయి. మావోయిస్టు ఉద్యమం రాజకీయ భావజాలశక్తిగా ఉన్నంత కాలం ఈ దేశాన్ని కార్పొరేట్ ఇండియాగా మార్చడం కష్టం. బీజేపీ ఏ ఏ జీవన రంగాల నుంచి కార్పొరేట్ హిందూ రాష్ట్రను స్థాపించాలని అనుకుంటున్నదో ఆ అన్ని తావుల నుంచి ప్రత్యామ్నాయ నిర్మాణం చేయగల చేవ, చూపు, చొరవ మావోయిస్టు ఉద్యమానికి ఉన్నాయని బీజేపీకి స్పష్టంగా తెలుసు. అందుకే మొదట ఈ దేశాన్ని మావోయిస్టు రహిత భారత్‌గా మార్చాలి. ఆ తర్వాతే కార్పొరేట్ భారత్‌గా మార్చడానికి వీలవుతుంది. ఈ రెండు పనుల కోసం కనీసం ఐదారేళ్లుగా ముమ్మర ప్రయత్నాలు జరుగుతున్నాయి.

## పోచారం మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ రెడ్యానాయక్ కు కేటీఆర్ ఆత్మీయ సన్మానం




ప్రజా స్వేచ్ఛ జనవరి 31 ఘట్కేసర్ ప్రతినిధి

మేడ్చల్ జిల్లా పోచారం మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నానావత్ రెడ్యానాయక్ ను తెలంగాణ రాష్ట్ర బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు శు క్రవారం రోజు తెలంగాణ భవన్లో ఘనంగా సన్మానించి ఆత్మీయ సత్కారం చేశారు . ఈ సందర్భంగా కేటీఆర్ మాజీ వైస్ చైర్మన్ తో మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పార్టీ నాయకులతో కార్యకర్తల తో సమన్వయం చేసుకొని ముందుకు సాగాలని అన్నారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ రెడ్యా నాయక్ మాట్లాడుతూ పదవులు శాశ్వతం కాదని పదవి ఉన్నా లేకున్నా పేద ప్రజల పక్షాన పోరాడుతూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలుపుతూ తనకు చేసిన ఆత్మీయ సన్మానానికి కేటీఆర్ కు కృతజ్ఞతలు తెలియజేశారు

## ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ సభ్యులకు డప్పులు బహుకరణ

-నాయకులకు అందజేసిన కదిమల్ల గోపాల్ రెడ్డి




ప్రజా స్వేచ్ఛ జనవరి 31 రామన్నపేట ప్రతినిధి

లక్ష డప్పులు,వేల గొంతులు కార్యక్రమంలో భాగంగా ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో జరిగిన సన్నాహా సమావేశం కు కందిమల్ల యువసేన ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు కందిమల్ల గోపాల్ రెడ్డి నీర్నెముల ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అభ్యర్థన మేరకు సుమారు 21 వేల రూపాయలు వెచ్చించి 30 డప్పులను గ్రామ ఎమ్మార్పీఎస్ శాఖకు అందజేశారు బహుకరణ కార్యక్రమం ఎమ్మార్పీఎస్ రామన్నపేట మండల అధ్యక్షులు నోముల చిరంజీవి మాదిగ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు చిప్పలపల్లి ఉపేందర్ మాదిగకు డప్పులు అందజేశారు ఈ కార్యక్రమంలో ముత్యాల సాయిలు మాదిగ,నోముల విష్ణు మాదిగ,నోముల కృష్ణ మాదిగ,ముత్యాల శివ మాదిగ,చిప్పలపల్లి మధు మాదిగ ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## మతసామరస్యానికి ప్రతీక పటాన్చెరు

-ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



ప్రజా స్వేచ్ఛ జనవరి 31 పటాన్ చేరు ప్రతినిధి

పటాన్చెరు మినీ ఇండియా గా పేరొందిన పటాన్చెరు నియోజకవర్గం మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తోందని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్చెరు పట్టణానికి చెందిన జిఎంఆర్ యువసేన నాయకుడు సోహెల్ బృందం ఆధ్వర్యంలో అజ్మీర్ దర్గా వెళ్తున్న సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ ఆధ్వర్యంలో చదర్ కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేక ప్రార్థనల అనంతరం దర్గాకు చదర్ ను సమర్పించారు. అల్లా ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దశరథ రెడ్డి, వెంకట్ రెడ్డి, అఫ్జల్, పాండు, గూడెం విక్రం రెడ్డి, మాణిక్ రెడ్డి, మేరాజ్ ఖాన్, షకీల్, ఇమ్రాన్, మసూద్, సోహైల్, ఆదిల్, ఇర్ఫాన్, వసీం, వినయ్, తదితరులు పాల్గొన్నారు.

## రాజపేట మండల స్థాయిలో ఫిజికల్ సైన్స్ టెస్ట్ పోటీలు.



ప్రజా స్వేచ్ఛ ప్రతినిధి రాజాపేట,జనవరి 31

ఫిజికల్ సైన్స్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం రాజపేట ఉన్నత పాఠశాలలో ఫిజికల్ సైన్స్ టాలెంట్ టెస్ట్ పోటీలు నిర్వహించారు. మండలంలోని వివిధ పాఠశాలల నుండి 21 మంది విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొన్నారు. రఘునాథపురం ఉన్నత పాఠశాలకు చెందిన అభిరామ్ ప్రథమ బహుమతి, రాజపేట ఉన్నత పాఠశాలలకు చెందిన బి. శరణ్య ద్వితీయ స్థానం, చల్లూరు ఉన్నత పాఠశాలకు చెందిన ముంతాజ్ తృతీయ బహుమతి దక్కించుకున్నా రు. ఈ కార్యక్రమంలో రాజాపేట కాంప్లెక్స్,ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సట్టు జయంత, వివిధ పాఠశాలల భౌతిక రసాయన శాస్త్ర ఉపాధ్యాయులు దుడుకు జానయ్య, శ్రీనివాసచారి, పలుగుల రాజు, నవీన్, సత్యానంద్, పారిజాత, మాధవి లత, రాంప్రసాద్, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ సాధనకై ప్రాణ త్యాగానికి సిద్ధం !

-తొలి బలిదానం నాతోనే !

ప్రజా స్వేచ్ఛ

స్వతంత్ర భారత దేశంలో 77 సంవత్సరాల కాలంలో దేశంలోని వేలాది కులాల బీసీ కులాల వారికి చట్టసభల్లో రిజర్వేషన్లు లేకుండా !

ఉద్యోగాల్లో సరైన శాతం రిజర్వేషన్ లేకుండా !

విద్యలోనూ సరైన శాతం రిజర్వేషన్ లేకుండా !

అణిచివేయబడుతూ వస్తున్నాము

ఉద్యమం అనేది ఈ మధ్యనే ప్రారంభమైనది ఈ ఉద్యమాన్ని ఇంకా ముందుకు తీసుకుపోవాల్సిన అవసరం ఉన్నది ఈ చట్టసభల్లో రిజర్వేషన్లు విద్యా ఉద్యోగాల్లో రిజర్వేషన్లు సాధించాలంటే ఉద్యమంలో బలిదానాలు అవసరము స్వతంత్ర పోరాటంలో



కోడూరి చంద్రయ్య

వేలాదిమంది చనిపోయారు తెలంగాణ ఉద్యమంలో 1200 మంది చనిపోయారు ఈ బీసీ ఉద్యమంలో కూడా ప్రాణత్యాగాలు అవసరమే అందులో భాగంగా చట్టసభల్లో బీసీ రిజర్వేషన్లు విద్యా ఉద్యోగాల్లో రిజర్వేషన్ల సాధనకై నేను ప్రాణత్యాగానికి సిద్ధపడినాను

నేడు 31 తేదీ నుండి బడ్జెట్ పార్లమెంటు సమావేశాలు జరగనున్నాయి ఈ సమావేశాల్లో బిసి రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టి ఆమోదింపజేసే రిజర్వేషన్లు కల్పించాలని కోరుతున్నాను లేనియెడల నేను ప్రాణ త్యాగానికి సిద్ధపడుతున్నాను జైహింద్ జై బీసీ

కోడూరి చంద్రయ్య బీసీ కులాల ఉద్యమ పోరాట సంఘం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కన్వీనర్

# సినిమా డైలాగులు వద్దు అసెంబ్లీకి రా లెక్కలు చెప్తాం





తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి, కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

– సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్:జనవరి 31 ప్రజా స్వేచ్ఛ

గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన నిర్ణయాలను విమర్శించారు. రంగారెడ్డి జిల్లా మొగిలిగిద్ద ప్రభుత్వ పాఠశాల వార్షికోత్సవం సందర్భంగా జరిగిన సభలో సీఎం మాట్లాడుతూ, తెలంగాణను అప్పుల గడ్డకెక్కించినట్లు ధ్వజమెత్తారు. 2023లో మా వద్దకి రూ.7 లక్షల కోట్లు అప్పు చేయడంతో వచ్చిన తెలంగాణ ప్రభుత్వం, గత బీఆర్ఎస్ ప్రభుత్వం కేవలం రూ.18వేల కోట్ల రుణమాఫీ మాత్రమే చేసింది.

ఈ రుణమాఫీ వడ్డీలకే సరిపోయింది. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 60 రోజుల్లోనే రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేయడం జరిగిందని అన్నారు.

సినిమా డైలాగులు వద్దు కేసీఆర్ అసెంబ్లీకి వస్తే లెక్కలు చెబుదామని అనుకుంటే,ఆయన ఫామ్‌హౌస్‌లో ఉండి సోది మాట్లాడటం కాదు, నిజంగా నీకు గట్టిగా కొట్టే దమ్ముంటే అసెంబ్లీకి వచ్చి రైతులకు ఎన్ని రుణమాఫీలు చేశామో అసెంబ్లీ ముందు వివరంగా చెప్పాలని అన్నారు. కేసీఆర్ కు చిత్తశుద్ధి ఉంటే, అసెంబ్లీకి వచ్చి మాట్లాడాలి. దళితుల కోసం 3 ఎకరాల భూమి, దళిత సీఎం, డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు వంటి హామీలను ఇచ్చి మాట తప్పిన చరిత్ర కేసీఆర్ కు ఉంటే, అది ప్రజల్ని మోసం చేయడమే అని రేవంత్ రెడ్డి ఘాటుగా విమర్శించారు. పదేళ్ల పాటు పాలించిన కేసీఆర్, ప్రజల నుంచి తప్పించి పార్లమెంట్ ఎన్నికల్లో డిపాజిట్ కోల్పోయారు. పాలమూరు ప్రాజెక్టుల గురించి హామీ ఇచ్చి, స్వంత ప్రాజెక్టులలో రుణాలు చెయ్యడమే అన్యాయంగా ఉందన్నారు. అంతేకాకుండా..'అసెంబ్లీ ఎన్నికలను అడ్డు పెట్టుకుని రైతు బంధు ఎగ్గొట్టిన చరిత్ర కేసీఆర్‌ది. ఆయన ఎగ్గొట్టిన రైతు భరోసా నిధులను మా ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతుల ఖాతాలో వేశాం. 2014 నుంచి 2023 డిసెంబర్ వరకు కేసీఆర్ చేసిన రైతు రుణమాఫీ కేవలం రూ.18వేల కోట్లు మాత్రమేనని,అన్నారు ఇందులో మిత్తికి పోగా నికరంగా ఆయన చేసిన రుణమాఫీ కేవలం రూ.3 వేల కోట్లు మాత్రమే. కానీ మేం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 21వేల కోట్లు రుణమాఫీ చేశాం. మేం రుణమాఫీ చేయలేదంటు న్న కేసీఆర్ ఫాం హౌస్ కు వచ్చినోళ్లకు చోద్యం చెప్పుడు కాదు.. అసెంబ్లీకి రా లెక్కలు చెబుతాం.

రైతుల జాబితాతో సహా మేం చేసిన రుణమాఫీ లెక్కలు చూపిస్తాం.. నీకు చిత్తశుద్ధి ఉంటే అసెంబ్లీకి రా.. నీలా ఇచ్చిన హామీ లను ఎగ్గొట్టి పంగనామాలు పెట్టిన చరిత్ర నాది కాదు..

# విప్లవ యుద్ధనౌక గద్దరన్నకు ఘన నివాళి అర్పించిన ఎమ్మెల్యే మేఘా రెడ్డి

ప్రజా స్వేచ్ఛ జనవరి 31 పెబ్బేరు ప్రతినిధి

విప్లవ యుద్ధనౌక,ప్రజాకవి గద్దరన్న జయంతి సందర్భంగా శుక్రవారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి ఘన నివాళి అర్పించారు పెబ్బేరు పట్టణ కేంద్రం సుభాష్ చౌరస్తాలో ఆయన జయంతి సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ఆయన హాజరైన ఎమ్మెల్యే గద్దర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సమాజ శ్రేయస్సును కాన్క్షించి నిరుపేదల అభ్యున్నతికి విప్లవ గల మెత్తిన గద్దర్,ఎల్లకాలం ప్రజల గుండెల్లో,కళాకారుల గుండెల్లో పదిలంగా ఉంటారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# పదేళ్ల తర్వాత గ్రామ సభలు

**-టి.రఘు ప్రసాద్ మాజీ ఎంపీపీ పెద్దమందడి**



**ప్రజా స్వేచ్ఛ జనవరి 31 పెద్దమందడి ప్రతినిధి**
తెలంగాణలో 10 ఏళ్లకు మంచి రోజులు వచ్చాయని, చాలా ఏళ్లకు రాష్ట్ర ప్రజలు సంబరాలు చేసుకుంటున్నారని పెద్దమందడి మాజీ ఎంపీపీ తమ్మల రఘప్రసాద్ ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా టి.రఘు ప్రసాద్ మాట్లాడుతూ,రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నాలుగు పథకాల ప్రారంబం అందరికీ సంతోషంగా ఉందన్నారు. దీనికోసం ప్రతి గ్రామం, పట్టణంలో గ్రామ, వార్డు బస్తీసభలు నిర్వహిస్తూ సంబరాలు చేసుకుంటున్నారు అన్నారు. గతంలో ఎమ్మెల్యేలు, మంత్రులు చెప్పిన వారికే పథకాలు వచ్చేవి. ఫామ్ హౌస్ లో ఎమ్మెల్యేలు, ఇండ్లలో కూర్చొని లబ్ధిదారులను ఎంపిక చేసే వారని, మా ప్రజా ప్రభుత్వంలో గ్రామా సభలోని, సభ్యుల సమక్షంలో, లబ్ధిదారుల ఎంపిక జరుగుతుందని ధీమా వ్యక్తం చేశారు. 10 ఏళ్ల తర్వాత గ్రామ సభలు పెట్టడంతో ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. నేటి కాంగ్రెస్ పరిపాలన , గ్రామ సభలోనే అర్హులను గుర్తిస్తున్నట్లు రఘు ప్రసాద్ అన్నారు. ప్రజాస్వామ్య బద్ధంగా లబ్ధిదారులను గుర్తిస్తుంటే కావాలని బిఆర్ఎస్ రాద్ధాంతం చేయడం సిగ్గుచేటు అన్నారు. కేసీఆర్ హాయంలో ఓట్లపుడే పథకాలు అడపాదడప ఇచ్చేవారని హెగ్డేవా చేశారు. కానీ ప్రజా అవసరాలు, ఆర్థిక వనరులను బట్టి పథకాలను అమలు చేస్తున్నాం అన్నారు. తెలంగాణలో పదేళ్లుగా ప్రజలకు ఒక్క రేషన్ కార్డ్స్ ఇవ్వలేదన్నారు. తాము ఇస్తున్నందుకే కావాలని బిఆర్ఎస్ అల్లర్లు సృష్టిస్తుందని అన్నారు. బిఆర్ఎస్ మాయమాటలను నమ్మి కొందరు ఇంటింటికి సర్వే, కులగణ లో పాల్గొనలేదని టి.రఘు ప్రసాద్ అన్నారు. కాబట్టి ఇప్పుడు వారికి పథకాలు రావని ఆందోళన చెందుతున్నారని, ఏ ఒక్క అర్హుడు నష్టపోకుండా ప్రజాపాలన దరఖాస్తులు తిసుకున్నామని వివరించారు. వందల ఎకరాలు ఉన్న భూస్వామిల కు రైతుబంధు ఇచ్చారని, ఉమ్మడి రాష్ట్రంలో, కేంద్రంలో కాంగ్రెస్ పాలించ లేదా..?? పదవుల మీద మీకు అకాంక్ష. ప్రజల మీద లేదన్నారు. రెక్కల కష్టాన్ని నమ్ముకుని బతికే కూలీలకు ఎలాంటి సహాయం చెయ్యలేదని హెగ్డేవా చేశారు. ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అర్హులందరికీ రేషన్ కార్డులు, ఇతర పథకాలు ఇస్తామన్నారు. బిఆర్ఎస్ హయంలో అద్భుతాలు ఏవి జరగలేదు అన్నారు. బెలూన్ లాగా తెలంగాణ ఆర్థిక వ్యవస్థ ఒకేసారి అమాంతం పైకి రాలేదు అని, తెలంగాణ ప్రాంత అభివృద్ధికి కాంగ్రెస్ బాటలు వేసిందని, మంచిని తమ ఖాతాల్లో, చెడును మంది ఖాతాల్లో వేయడం బిఆర్ఎస్ కు అలవాటు అయిన్ది అని హెగ్డేవా చేశారు. రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో,ఎమ్మెల్యే మేగారెడ్డి పార్టీ కార్యకర్తలకు సూచించే దిశా, దశ వనపర్తి జిల్లాలో ప్రతి నాయకుడు, కార్యకర్త,కష్టపడి పని చేస్తే, రాబోయే స్థానిక ఎన్నికల్లో సర్పంచ్ స్థానాలు గెలుపొంది, ఎమ్మెల్యే మేగారెడ్డి కి బహుమతి ఇవ్వాలని కాంగ్రెస్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు పెద్దమందడి మాజీ ఎంపీపీ.తమ్మల రఘుప్రసాద్.

# ఘనంగా యలమంచి ఉదయ్ కిరణ్ జన్మదిన వేడుకలు

**ప్రజా స్వేచ్ఛ జనవరి 31 శేరి లింగంపల్లి ప్రతినిధి (అశోక్)**
ఆచిరకాలంలో మియాపూర్ డివిజన్ లో తన విస్తృతమైన సేవా కార్యక్రమాల తో యలమంచి ఉదయ్ కిరణ్ అనే యువ సాఫ్ట్వేర్ ఇంజనీర్ మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ పరిణామం చెంది ప్రభంజనం లా ప్రజలలో ఉంటూ పలు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజాభిమానాన్ని చూరగొన్న యువ నాయకులు యలమంచి ఉదయ్ కిరణ్ జన్మదినం గురువారం ఉదయం నుండి వివిధ సేవా కార్యక్రమాల తో అభిమానులు, యలమంచి టీం సభ్యులు పాల్గొని ఆపన్నులకు, అనాధ ఆశ్రమంలో లో ఉన్న వృద్ధులకు అన్న దానాలు, ఆలయంలో ప్రత్యేక పూజలు ఆశీర్వచనాలు తీసుకున్నారు. అనంతరం ప్రముఖ నాయకుల ఆశీర్వచనాలు తీసుకున్నారు. సాయంత్రం మియాపూర్ డివిజన్ లో ఎస్ ఆర్ ఎస్టేట్ కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల కార్యక్రమముకు అశేషంగా తరలి వచ్చారు. మొదటగా ఎం.బి.సీ చైర్మెన్ జెరిపేట్ జైపాల్ హాజరై ఉదయ్ కిరణ్ ను శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ బండి రమేష్ , శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ జగదీశ్వర్ గౌడ్ లు భారీ కేక్ కట్ చేయించి పార్టీ శ్రేణులు గజమాల తో సన్మానం చేశారు.



అనంతరం బండి రమేష్ మాట్లాడుతూ యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సమాజ సేవలు అందించిన ఉదయ్ కిరణ్ నేడు కాంగ్రెస్ పార్టీ మియాపూర్ డివిజన్ జనరల్ సెక్రటరీ గా ఉంటూ అచిరకాలంలో అందరి దృష్టి తనపై పడేలా పలు సామజిక కార్యక్రమాలు చేయడం సామాన్యమైన విషయం కాదని సంపద అందరికీ ఉంటుంది కానీ సమాజానికి ఇవ్వడానికి ఆ దాతృత్వ గుణం, ధైర్యం కొందరికే ఉంటుందని అది ఉన్న ఉదయ్ కిరణ్ ను అభినందిస్తూ ఆయనకి జన్మ దిన శుభాకాంక్షలు తెలుపుతూ లక్ష్యం కోసం అవిశ్రాంతంగా ముందుకు సాగాలని రాజకీయ ఎదుగుదల కీ వెన్ను దన్ను గా ఉంటామని తెలిపారు. అనంతరం శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వి. జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ ఉదయ్ కిరణ్ ఎం.టెక్ లో గోల్డ్ మెడల్ సాధించిన విద్యాధికులు సామజిక స్పృహ ఉన్న యువకుడు అతని ఆలోచనలను గమనించి యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్టు సేవలను గుర్తించి మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ జెనరల్ సెక్రెటరీ గా నియామకం అయిన కొన్ని నెలల వ్యవధిలో డివిజన్ లో ఒక ప్రభంజనం సృష్టించిన తీరు అభినందనీయం అని వారికి వారి సేవలను తప్పక పార్టీ గుర్తించి సముచితరీతిలో పార్టీ అవకాశాలు కల్పిస్తోంది అని ఆయన తెలుపుతూ యువ కాంగ్రెస్ నేత ఉదయ్ కిరణ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.యలమంచి ఉదయ్ కిరణ్ లాంటి విద్యావంతులు ,యువకుడు ఈ తరం రాజకీయాలకి అవసరమని తెలిపారు. ఉదయ్ కిరణ్ చాలా ధైర్య శాలి , డైనమిక్ లీడర్ అని కొనియాడారు,మున్ముందు ఆయన చేసే పార్టీకార్యక్రమాలకి అండగా ఉంటామని ఈ సందర్భంగా తెలియచేసారు.వివిధ రాజకీయ పార్టీల కి చెందిన సీనియర్ నేతలు ఈ కార్యక్రమంలో అశేష జనం పాల్గొనడం విశేషం. యలమంచి ఉదయ్ కిరణ్ సేవా కార్యక్రమాలని గుర్తించి ప్రెస్ వింగ్స్ క్లబ్ వాళు ృ బెస్ట్ అచీవ్మెంట్ అవార్డు ని అతిథుల సమక్షంలో అందించారు.

## రాజపేట మండలం ప్రత్యేక అధికారిపై ముకుమ్మడిగా ఫిర్యాదు



**ప్రజా స్వేచ్ఛ ప్రతినిధి రాజపేట, జనవరి 31**
రాజపేట మండలం ప్రత్యేక అధికారి జినుకల శ్యాంసుందర్ తీరుపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ రాజపేట మండలం ఈజిఎస్, మండల పరిషత్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శిలు మూకుమ్మడిగా ఫిర్యాదు చేశారు. గురువారం సాయంత్రం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కు కొందరి మండల కాంగ్రెస్ నాయకుల ద్వారా కలిసి మండల ప్రత్యేక అధికారి వ్యవహరిస్తున్న తీరును వివరించారు. దీంతో మండలంలోని పలువురు ఉద్యోగులు పడుతున్న ఇబ్బందులను, కలుగుతున్న అవమానాలను బీర్ల ఐలయ్య దృష్టికి తీసుకుపోగా ఆయన జిల్లా కలెక్టర్ కు ఫోన్ ద్వారా మండల ప్రత్యేక అధికారి గురించి చెప్పినట్లు తెలిసింది. అంతేకాకుండా మండల ప్రత్యేక అధికారికి కూడా బీర్ల ఐలయ్య ఫోన్ చేసి ఒకింత అసహనం వ్యక్తం చేసినట్లు సమాచారం. మండల ప్రత్యేక అధికారి మాట్లాడుతున్న అవమానిస్తున్న తీరుతో ఓ మహిళా అధికారి దీర్ఘ కాలిక సెలవులో వెళ్ళేందుకు సిద్ధపడ్డట్లు, గణతంత్ర దినోత్సవం రోజు మహిళా అధికారి సొమ్మసిల్లి పడిపోయినా పట్టించుకోలేదని ఆరోపణలు ఉన్నాయి. పైలట్ గ్రామంగా ఎంపిక చేసిన బూరుగుపల్లి గ్రామంలోని నాలుగు పథకాల అమలులో అనార్హులను ఎంపిక చేయడం అర్హులను పట్టించుకోకపోవడం కూడా ప్రభుత్వ విప్, కలెక్టర్ దృష్టికి వెళ్ళింది. పొరపాట్లు జరగకుండా చూస్తానని, తాను ఎవరిని ఇబ్బంది పెట్టలేదని ప్రభుత్వ విప్,కలెక్టర్ కు మండల ప్రత్యేక అధికారి జినుకల శ్యాంసుందర్ ఫోన్ ద్వారా తెలిపినట్లు సమాచారం.ఈ సంఘటన ప్రభావం మున్ముందు ఎటువైపు దారితీస్తుందోనని మండలంలో చర్చ జరుగుతుంది.

## ఏఐఎస్ఎఫ్ డైరీ ని ఆవిష్కరించిన తుంగతుర్తి రవి




**ప్రజా స్వేచ్ఛ జనవరి 31 మేడిపల్లి**
పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి ఏఐఎస్ఎఫ్ డైరీని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ,విద్యా రంగంలో సంఘటిత చైతన్యం ఎంతగానో అవసరమని పేర్కొన్నారు. విద్యార్థుల హక్కుల పరిరక్షణ కోసం ఏఐఎస్ఎఫ్ చేస్తున్న కృషిని ఆయన ప్రశంసించారు.అలాగే, ప్రస్తుత పరిస్థితుల్లో విద్యార్థుల సమస్యలను ప్రభుత్వానికి తెలియజేయడం, విద్యా వ్యవస్థను మరింత మెరుగుపరచడం అవసరమని ఆయన అన్నారు. విద్యార్థులు చదువుతో పాటు సమాజహితానికి దోహదపడే కార్యక్రమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఎండి.అన్వర్,జిల్లా ఉపాధ్యక్షుడు హరీష్, జిల్లా నాయకులు కొత్తపేట సాయికుమార్,సాయి,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ కొత్త డీజీపీగా హరీష్‌కుమార్ గుప్తా



**ప్రజా స్వేచ్ఛ జనవరి 31 కాకినాడ జిల్లా ప్రతినిధి**
గుప్తాను డీజీపీగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులుఎల్లుండి ద్వారకా తిరుమలరావు పదవీ విరమణ 1992 ఐపీఎస్ బ్యాచ్‌కు చెందిన హరీష్‌కుమార్‌గుప్తా ప్రస్తుతం విజిలెన్స్ డీజీగా ఉన్న గుప్తా ఈ ఏడాది ఆగస్టు వరకు డీజీపీగా కొనసాగనున్న గుప్తా సీఎం చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలిసిన హరీష్ కుమార్ గుప్తా.

## నియమాలకు విరుద్ధంగా కట్టడాలు పర్మిషన్ ఒకటి కట్టేది ఒకటి

**-అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు**
**-సామాన్యునికి ఒక న్యాయం బడా బాబులకు ఒక న్యాయం**



**ప్రజా స్వేచ్ఛ జనవరి 31 పటాన్ చేరు ప్రతినిధి**
పటాన్ చెరు మండల పరిధిలోని నందిగామ గ్రామంలో పర్మిషన్ ఒకటైతే కట్టేది ఒకటి గ్రామపంచాయతీకి గండి అధికారులు ప్రజా పాలన విధులలో ఉండటంతో ఇదే అదునుగా అక్రమార్కులు రెచ్చిపోతున్నారు. ప్రజాపాలన పుణ్యమా అని వీరి వ్యాపారం మూడు పువ్వులు ఆరుకాయలుగా సాగుతోంది. ఓ వైపు అధికారులు ప్రజాపాలన పనుల్లో బిజీగా ఉంటే అక్రమార్కులు అక్రమకట్టడాల పనుల్లో బిజిగా కనిపిస్తున్నారు. అటు అక్రమార్కులు అధికారుల జోబులు తడపడంతో వారంతా ప్రజా పాలన సాకుగా చూపి, అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. దీంతో నందిగామలో అక్రమార్కులు రెచ్చిపోతున్నారు ఇప్పటికైనా అధికారులు ఈ అక్రమ కట్టడాలపై దృష్టి సారించి, అక్రమ నిర్మాణాలు కొనసాగిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. అక్రమ నిర్మాణాలు కొనసాగిస్తున్న వారిపై అధికారులు చర్యలు ఎప్పుడు తీసుకుంటారో వేచి చూడాల్సిందే అంటున్నారు గ్రామస్తులు. జిల్లా పంచాయతీ అధికారి అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

## నేటినుండి మూడు రోజులు మిషన్ భగీరథ నీటి సరఫరా బంద్

**- సహాయక కార్యనిర్వాహక ఇంజనీర్ సుమిత్**

**ప్రజా స్వేచ్ఛ ప్రతినిధి రాజాపేట, జనవరి 31**
గోదావరి నీటి సరఫరా లో భాగంగా రాజపేట మండలానికి వచ్చే 400 డి. ఐ. పైపులైను బేగంపేట వాగు వద్ద ధ్వంసం అయిందని అట్టి పైపులైను మరమ్మత్తులు చేయడానికి మూడు రోజులు సమయం పడుతుందని ధీంతో వచ్చే మూడు రోజులు ఫిబ్రవరి 1వ తేదీ నుండి 3వ, తేదీ వరకు గోదావరి నీటి సరఫరా నిలిపివేస్తున్నందున ప్రజలు, ప్రతినిధులు నాయకులు గమనించాలని భువనగిరిమిషన్ భగీరథ శాఖ డివిజన్ సహాయక కార్యనిర్వాహక ఇంజనీర్ సుమిత్ శుక్రవారం తెలిపారు.

## రైతులపై ఇంత,వివక్ష కోపమెందుకు

**గోపాల్ చెరువులో జేఏసీతో రైతుల నిరసన**



**ప్రజా స్వేచ్ఛ ప్రతినిధి రాజాపేట, జనవరి 31**
రాజపేట మండలానికి అక్కరకు రాకుండా పోతున్న పొట్టిమర్రి వాగు నీరు చూస్తే గుండె తరుక్కుపోతుందని, రెండు వారాలుగా రాజపేట మండల రైతు జేఏసీ నిరసన వ్యక్తం చేస్తున్నప్పటికీ స్పందించకపోవడం బాధాకరమని, రాజపేట మండలంలో రైతుల పరిస్థితి ప్రశ్నార్థకంగా మారిందని రాజపేట మండలం రైతు జేఏసీ గౌరవాధ్యక్షులు ఉట్కూరు అశోక్ గౌడ్ గుంటి మధుసూదన్ రెడ్డి లు అన్నారు. రాజపేట మండలంలోని అన్ని గొలుసు పట్టు చెరువులకు 15వ ప్యాకేజీ ద్వారా సాగునీరు అందించాలని లేనిపక్షంలో రైతుల ఆగ్రహానికి గురికాకు తప్పదని హెచ్చరించారు. రాజపేట మండలం రైతు జేఏసీ అధ్యక్షులు ఎర్రగోకుల జస్వంత్, రాజపేట మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేశ, బిజెపి మండల పార్టీ అధ్యక్షులు మేకల రమేష్, యాదాద్రి భువనగిరి జిల్లా మాజీ ప్రజాప్రతినిధుల ఫోరం అధ్యక్షులు బొంగోని ఉప్పలయ్య గౌడ్, శంకర్ రాజశేఖర్ రెడ్డి బీరప్ప, పిఎసిఎస్ వైస్ చైర్మన్ కాకల ఉపేందర్, రైతులు జేఏసీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నినాదాలు చేశారు

# బిజినెస్

## బడ్జెట్‌కు ముందు రోజు బంగారం రికార్డ్ ర్యాలీ
## ఒక్కరోజే రూ.1,100 వృద్ధి.. రూ.95వేలకు కిలో వెండి..కారణమిదే..!



గత జూలైలో బంగారం, వెండి దిగుమతులపై సుంకాలు తగ్గించిన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ శనివారం వచ్చే ఆర్థిక సంవత్సర (2025-26) వార్షిక బడ్జెట్ ప్రవేశ పెట్టనున్నారు. నిర్మలా సీతారామన్ దిగుమతి సుంకాలు తగ్గించడంతో కొద్ది రోజులు స్వల్పంగా బంగారం ధరలు తగ్గినా.. యూఎస్ ఫెడ్ రిజర్వ్ కీలక వడ్డీరేట్లు తగ్గించినా.. తాజాగా అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన డొనాల్డ్ ట్రంప్ ఆర్థిక విధానాలపై దృష్టి సారించిన ఇన్వెస్టర్లు.. తమ పెట్టుబడులకు స్వర్గధామంగా బంగారాన్ని పరిగణిస్తున్నారు. శనివారం ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశ పెట్టే బడ్జెట్ సానుకూలంగా ఉంటుందన్న అంచనాల మధ్య దేశీయ బులియన్ మార్కెట్‌లో బంగారం ధగధగ మెరిసింది.శుక్రవారం దేశ రాజధాని ఢిల్లీలో తులం బంగారం (99.9 శాతం స్వచ్ఛత) ధర రూ.1100 వృద్ధితో రూ.84,900 పలికింది. జనవరి ఒకటో తేదీ నుంచి తులం బంగారం ధర రూ.5,510 (7 శాతం) పెరిగింది. జనవరి ఒకటో తేదీన తులం బంగారం ధర రూ.79,390 పలికింది. 99.5 శాతం స్వచ్ఛత గల బంగారం తులం ధర కూడా రూ.1,100 పెరిగి రూ.84,500లతో జీవిత కాల గరిష్టాన్ని తాకింది. గురువారం తులం బంగారం ధర రూ. 83,400 వద్ద స్థిర పడిన సంగతి తెలిసిందే. శుక్రవారం కిలో వెండి ధర రూ.850 వృద్ధితో రూ. 95,000 వద్ద ముగిసింది. గురువారం కిలో వెండి ధర రూ.94,150 వద్ద స్థిర పడింది. 'అంతర్జాతీయ మార్కెట్‌లో బంగారం బుల్లిష్‌గా ఉంది. స్పాట్ గోల్డ్ తులం ధర ఇంట్రాడే ట్రేడింగ్‌లో ఔన్స్ బంగారం 2,800 డాలర్లు పలికింది. ఢిల్లీలో స్పాట్ గోల్డ్ ధర రూ.84,000-మార్క్‌ను దాటేసింది" అని హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీస్ కమోడిటీస్ సీనియర్ అనలిస్ట్ సౌమిల్ గాంధీ చెప్పారు. ఫ్యూచర్స్ మార్కెట్ %-% మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (ఎంసీఎక్స్)లో ఫిబ్రవరి డెలివరీ గోల్డ్ కాంట్రాక్ట్ తులం బంగారం ధర రూ.487 (0.6 శాతం) పెరిగి రూ.82,210లతో మరో జీవిత కాల గరిష్ట రికార్డు నమోదు చేసింది. ఏప్రిల్ కాంట్రాక్ట్ తులం బంగారం ధర రూ.371 (0.45శాతం) పుంజుకుని తాజాగా రూ.82,415 జీవిత కాల గరిష్ట స్థాయికి చేరుకుంది. మార్చి డెలివరీ కిలో కాంట్రాక్ట్ వెండి ధర రూ.403 (0.43 శాతం) పెరిగి రూ.93,849 వద్ద ముగిసింది. ఇంట్రాడే ట్రేడింగ్‌లో రూ. 629 (0.67 శాతం) పెరిగి రూ.94,075లకు చేరుకున్నది.

## 8 ఓలా ఎలక్ట్రిక్ మూడో తరం స్కూటర్ల ఆవిష్కరణ..

### -రూ.79,999 నుంచి ప్రారంభం..!



ప్రముఖ ఎలక్ట్రిక్ స్కూటర్ల తయారీ సంస్థ ఓలా ఎలక్ట్రిక్ దేశీయ మార్కెట్లోకి శుక్రవారం ఎనిమిది మూడో తరం ఎలక్ట్రిక్ స్కూటర్లు ఆవిష్కరించింది. అడ్వాన్స్‌డ్ జెన్ 3 ప్లాట్‌ఫామ్‌పై ఎస్1 బ్రాండ్‌పై ఎనిమిది స్కూటర్లను అందుబాటులకి తెచ్చింది. వీటి ధరలు రూ.79,999 (ఎక్స్ షోరూమ్) నుంచి రూ.1,69,999 (ఎక్స్ షోరూమ్) మధ్య పలుకుతాయి. జెన్ 3 ఎస్1 స్కూటర్లతోపాటు జెన్ 2 స్కూటర్ల విక్రయాలు కొనసాగుతాయని ఓలా ఎలక్ట్రిక్ తెలిపింది. శుక్రవారం (జనవరి 31, 2025) నుంచి స్కూటర్ల ప్రీ బుకింగ్స్ ప్రారంభించింది. ఫిబ్రవరి రెండో వారంలో బుక్ చేసుకున్న కస్టమర్లకు స్కూటర్ల డెలివరీ ప్రారంభం అవుతుందని వెల్లడించింది.మూడోతరం ఎస్1 స్కూటర్లను ఆవిష్కరించిన నేపథ్యంలో ఎస్1 ప్రో, ఎస్1 ఎక్స్ (2కిలోవాట్లు, 3 కిలోవాట్లు, 4 కిలోవాట్ల బ్యాటరీ ప్యాక్స్) రెండోతరం స్కూటర్లపై రూ.35 వేల వరకూ డిస్కౌంట్ ఆఫర్ చేస్తున్నది. దీంతో ఈ స్కూటర్లు రూ.1,14,999 (ఎక్స్ షోరూమ్), రూ.69,999 (ఎక్స్ షోరూమ్), రూ.79,999 (ఎక్స్ షోరూమ్), రూ.89,999 (ఎక్స్ షోరూమ్) ధరలకు లభిస్తాయి. 5.3 (4680 భారత్ సెల్) కిలోవాట్ల బ్యాటరీ ప్యాక్‌తో వస్తున్నమూడోతరం ఎస్1 ప్రో ం స్కూటర్ రూ.1,69,999 (ఎక్స్ షోరూమ్), 4 కిలోవాట్ల బ్యాటరీ ప్యాక్ ఎస్1 ప్రోం స్కూటర్ ధర రూ.1,54,999 (ఎక్స్ షోరూమ్) లకు లభిస్తుంది. మూడో తరం ఎస్1ప్రో స్కూటర్ (4 కిలోవాట్లు) రూ.1,34,999 (ఎక్స్ షోరూమ్), 3 కిలోవాట్ల బ్యాటరీ ప్యాక్‌తో వస్తున్న స్కూటర్ రూ.1,14,999 (ఎక్స్ షోరూమ్) పలుకుతుంది. ంఎస్1 ఎక్స్ (2కిలోవాట్ల బ్యాటరీ ప్యాక్) స్కూటర్ ధర రూ.79,999 (ఎక్స్ షోరూమ్), 3కిలోవాట్ల బ్యాటరీ ప్యాక్ స్కూటర్ ధర రూ.89,999 ((ఎక్స్ షోరూమ్), 4 కిలోవాట్ల బ్యాటరీ ప్యాక్ వేరియంట్ ధర రూ99,999 (ఎక్స్ షోరూమ్)లకు లభిస్తుంది. అదనంగా ఎస్1ఎక్స్ ం విత్ 4 కిలోవాట్ల బ్యాటరీ ప్యాక్ స్కూటర్ రూ.1,07,999 (ఎక్స్ షోరూమ్) లభిస్తుంది. ఈ ధరలు వచ్చే ఏడు రోజులు మాత్రమే అమల్లో ఉంటాయి. తదుపరి ఓలా ఎలక్ట్రిక్ వీటిని సవరించనున్నది.

## యమహా బంపరాఫర్..

### యమహా ఎంటీ-03పై భారీగా ధర తగ్గింపు.. ఇవి డిటెయిల్స్..!



ప్రముఖ ద్విచక్ర వాహనాల తయారీ సంస్థ యమహా మోటార్ ఇండియా బైక్ రైడర్లకు తీపి కబురందించింది. యమహా ఎంటీ -03 మోటారు సైకిల్‌పై భారీగా ధర తగ్గించింది. శనివారం (2025 ఫిబ్రవరి 1) నుంచి రూ.1.10 ధర తగ్గిస్తున్నట్లు శుక్రవారం తెలిపింది. ఫిబ్రవరి ఒకటో తేదీ నుంచి యమహా ఎంటీ-03 మోటార్ సైకిల్ రూ. 3.49 లక్షలు (ఎక్స్ షోరూమ్) పలుకుతుంది. ప్రీమియం మోటారు సైకిళ్ల సెగ్మెంట్‌లో కేటీఎం డ్యూక్ 390 , బీఎండబ్ల్యూ జీ 310 ఆర్ మోటార్ సైకిళ్లకు యమహా ఎంటీ-03 మోటార్ సైకిల్ పోటీ ఇస్తుంది. యమహా ఎంటీ-03 మోటారు సైకిల్ కంప్లీట్‌లీ బిల్ట్ అప్ (సీబీయూ) రూపంలో విదేశాల నుంచి దిగుమతి అవుతుంది. యమహా ఎంటీ-03 మోటార్ సైకిల్ లాంచింగ్ ధర రూ. 4.60 లక్షలు (ఎక్స్ షోరూమ్) కాగా, రూ.1.10 లక్షల ధర తగ్గింపుతో రూ.3.49 లక్షల (ఎక్స్ షోరూమ్)కు లభిస్తుంది. కేటీఎం డ్యూక్ 390 మోటార్ సైకిల్ ధర రూ.3.13 లక్షలు (ఎక్స్ షోరూమ్) పలుకుతుంది.ఇవీ యమహా ఎంటీ-03 ఇంజిన్ స్పెషిఫికేషన్స్ యమహా ఎంటీ-03 మోటార్ సైకిల్ 321సీసీ లిక్విడ్ కూల్డ్, ట్విన్ సిలిండర్ ఇంజిన్‌తో వస్తోంది. ఈ ఇంజిన్ 10,750 ఆర్పీఎం వద్ద 41 బీహెచ్‌పీ విద్యుత్, 9,000 ఆర్పీఎం వద్ద 29.5 ఎన్ఎం టార్క్ వెలువరిస్తుంది. 6-స్పీడ్ గేర్‌బాక్స్‌తో వస్తోంది. యమహా ఎంటీ-03 మోటార్ సైకిల్ సీటు 780 మి.మీ ఎత్తు, 1380 మిమీ వీల్ బేస్, 160 మిమీ గ్రౌండ్ క్లియరెన్స్, 167 కిలోల వెయిట్ ఉంటుంది.

# స్పోర్ట్స్


## ఫైనల్‌లో యువ భారత్..

### ఫిబ్రవరి 2న దక్షిణాఫ్రికాతో టీమిండియా ఫైట్..!




కౌలాలంపూర్ వేదికగా జరిగిన అండర్-19 వుమెన్స్ టీ20 ప్రపంచకప్‌లో యువ భారత్ ఫైనల్‌లోకి ప్రవేశించింది. ఇంగ్లాండ్‌తో జరిగిన రెండో సెమీ ఫైనల్‌లో ఇంగ్లాండ్‌ను తొమ్మిది వికెట్ల తేడాతో టీమిండియా ఓడించింది. 114 పరుగుల విజయలక్ష్యంతో బరిలోకి దిగిన టీమిండియా.. మరో ఐదు ఓవర్లు మిగిలి ఉండగానే.. ఘన విజయం సాధించింది. ఫిబ్రవరి 2న ఆదివారం దక్షిణాఫ్రికాతో టీమిండియా తలపడనున్నది.మొదట బ్యాటింగ్ చేసిన ఇంగ్లాండ్.. నిర్ణీత 20 ఓవర్లలో ఎనిమిది వికెట్ల నష్టానికి 113 పరుగులు చేసింది. టీమిండియా బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేసి ఇంగ్లిష్ జట్టును తక్కువ స్కోర్‌కే పరిమితం చేశారు. ఆ తర్వాత బరిలోకి దిగిన టీమిండియా వికెట్ నష్టపోయి 15 ఓవర్లలోనే 117 పరుగులు చేసి ఫైనల్‌లోకి అడుగుపెట్టింది. లక్ష్య ఛేధనలో కమలిని-త్రిష జోడీ టీమిండియాకు మంచి శుభారంభం అందించింది. ఇద్దరు తొలి వికెట్‌కు 60 పరుగుల భాగస్వామ్యాన్ని నెలల్పారు. ఫోబ్ బ్రెట్ బౌలింగ్ త్రిష అవుట్ అయ్యింది. 29 బంతుల్లో 35 పరుగులు చేసింది. త్రిష తొలి సూపర్ సిక్స్ మ్యాచ్‌లో సెంచరీ చేసిన తొలి బ్యాట్స్‌వుమెన్‌గా నిలిచింది. ఆ తర్వాత కమలిని, సానిక చల్కే జోడీ టీమిండియా విజయాన్ని ఖరారు చేశారు. భారత్ ఐదు ఓవర్లు మిగిలి ఉండగానే విజయం సాధించింది. కమలిని 50 బంతుల్లో 56 పరుగులతో రాణించింది. సానికా 12 బంతుల్లో ఒక ఫోర్ సహాయంతో 11 పరుగులు చేసి అజేయంగా నిలిచింది.

## విరాట్ విఫలం..
## 6 రన్స్‌కే క్లీన్‌బౌల్డ్



**న్యూఢిల్లీ:** పుష్కరకాలం తర్వాత దేశవాళీలో పునరాగమనం చేసిన టీమ్‌ఇండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ తీవ్ర నిరాశపరిచాడు. రంజీ మ్యాచ్‌లో రైల్వేస్‌తో జరుగుతున్న మ్యాచ్ తొలి ఇన్నింగ్స్‌లో సింగిల్ డిజిట్‌కే పరిమితమయ్యాడు. యశ్ ధూల్ ఔట్ కావడంతో సెకండ్ డౌన్‌లో క్రీజ్‌లోకి వచ్చిన కోహ్లీ కేవలం 6 పరుగులు చేసి పెవిలియన్‌కు వెనుతిరిగాడు. స్వంగ్వాన్ బౌలింగ్‌లో క్లీన్‌బౌల్డ్ అయ్యాడు. దీంతో విరాట్ బ్యాటింగ్ చూడ్డానికి వచ్చిన ఫ్యాన్స్‌ను నిరాశపరిచాడు.అంతకుముందు విరాట్‌ను చూసేందుకు వచ్చిన ప్రేక్షకులతో స్టేడియం పూర్తిగా నిడింపోయింది. కోహ్లీ బ్యాంటింగ్‌కు వస్తుండగా అభిమానులు నినాదాలతో హోరెత్తించారు. అయితే తక్కువ రన్స్‌కే ఔటవడంతో నిరాశతో స్టేడియం నుంచి వెనుతిరిగారు. కాగా, ఢిల్లీ వెంటవెంటనే 4 వికెట్లు కోల్పోవడంతో చిక్కుల్లో పడింది. ప్రస్తుతం 30 ఓవర్లు ముగిసే సరికి 101 రన్స్ చేసింది. మరో 140 పరుగులు వెనకపడి ఉంది.

## నాలుగో టీ-20లో ఇంగ్లండ్‌పై 15 పరుగులతో టీం ఇండియా విజయం





పుణెలో ఇంగ్లండ్, టీం ఇండియా మధ్య శుక్రవారం జరిగిన నాలుగో టీ-20 మ్యాచ్‌లో టీం ఇండియా 15 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఐదు మ్యాచ్‌ల సిరీస్‌ను 3-1 తేడాతో కైవసం చేసుకుంది. నిర్ణీత 20 ఓవర్లలో 182 పరుగులు చేయాల్సిన ఇంగ్లండ్ 19.4 ఓవర్లలో 166 పరుగులకే ఆలౌట్ అయింది. ఇంగ్లండ్ బ్యాటర్లలో హరిబ్రూక్ 26 బంతుల్లో 51 పరుగులు చేసి వరుణ్ చక్రవర్తి బౌలింగ్‌లో అర్షదీప్ సింగ్ కు క్యాచ్ ఇచ్చి పెవిలియన్ దారి పట్టాడు. ఓపెనర్లలో బెన్ డెకెట్ 39 పరుగులు, ఫిల్ సాల్ట్ 23 పరుగులు మినహా మిగతా బ్యాటర్లు ఎవరూ నిలవలేక పోయారు. భారత్ బౌలర్లలో రవి బిష్ణోయ్, హర్షిత్ రాణా చెరో మూడు, వరుణ్ చక్రవర్తి రెండు, అర్షదీప్ సింగ్, అక్షర్ పటేల్ చెరో వికెట్ తీశారు.అంతకు ముందు తొలుత బ్యాటింగ్ చేసిన టీం ఇండియా నిర్దేశిత 20 ఓవర్లలో తొమ్మిది వికెట్‌లు కోల్పోయి 181 పరుగులు చేసింది. శివం దూబే, హార్దిక్ పాండ్యా చెరో 53 పరుగులు చేశారు. రింకూ సింగ్ 30, అభిషేక్ శర్మ 29 పరుగులతో వర్ధ్వాలేదనివించారు. ఇంగ్లండ్ బౌలర్లలో సాఖిబ్ మహ్మద్ మూడు, జామీ ఓవర్‌టన్ రెండు, బ్రైడన్ కార్సె, అదిల్ రషీద్ చెరో వికెట్ తీశారు.



# ప్రేమలో పడ్డానన్న పూజా హెగ్డే..

## - షాక్‌లో అమ్మడి అభిమానులు

టాలీవుడ్ బుట్టబొమ్మ పూజాహెగ్డే జోరు తగ్గింది. ఒకానొక టైం లో టాలీవుడ్ లో స్టార్ హీరోయిన్ గా ఏలిన పూజా హెగ్డే ఆతర్వాత ఐరెన్ లెగ్ అనే పేరు తెచ్చుకుంది. ఈ అమ్మడు నటించిన సినిమాలన్నీ వరుసగా డిజాస్టర్స్ గా నిలిచాయి. నాగ చైతన్య నటించిన ఒక లైలా కోసం సినిమాతో టాలీవుడ్ కు పరిచయం అయ్యింది ఈ వయ్యారి భామ. ఆతర్వాత బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేసింది. అల్లు అర్జున్ డీజే సినిమాతో గ్లామర్ గేట్స్ ఎత్తేసింది. ఈ సినిమాలో ఏకంగా బికినిలో కనిపించి మెప్పించింది. ఆతర్వాత తెలుగులో ఎన్నో సూపర్ హిట్ సినిమాల్లో నటించి మెప్పించింది పూజా హెగ్డే..దాదాపు స్టార్ హీరోలందరి సరసన నటించి మెప్పించింది ఈ ముద్దుగుమ్మ.తెలుగుతో పాటు తమిళ్, హిందీ భాషల్లోనూ నటించింది. పూజా హెగ్డే చేసిన సినిమాలన్నీ స్టార్ హీరోల సినిమాలే.. కానీ ఈ మధ్య కాలంలో ఈ చిన్నది చేసిన సినిమాలన్నీ నిరాశపరిచాయి. తెలుగు, తమిళ్, హిందీ భాషల్లో ఈ అమ్మడు ఫ్లాప్స్ అందుకుంది. అదే సమయంలో మహేష్ బాబు నటించిన గుంటూరు కారం సినిమా ఛాన్స్ మిస్ చేసుకుంది. అలాగే పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటిస్తున్న ఉస్తాద్ భగత్ సింగ్ సినిమాలో కూడా ఛాన్స్ మిస్ చేసుకుంది. దాంతో చిన్న బ్రేక్ ఇచ్చింది.ఇక ఇప్పుడు తిరిగి సినిమాల్లో బిజీ కావాలని చూస్తుంది. ఈ క్రమంలోనే దళపతి విజయ్ నటిస్తున్న లేటెస్ట్ మూవీలో ఛాన్స్ అందుకుంది. గతంలో విజయ్ తో కలిసి బీస్ట్ సినిమా చేసింది పూజా.. ఇప్పుడు మరోసారి విజయ్ తో నటిస్తుంది. మరి ఈ సినిమా పూజాకు ఎలాంటి హిట్ అందిస్తుందో చూడాలి. అలాగే బాలీవుడ్ హీరో షాహిద్ కపూర్ తో దేవా సినిమాలో నటించింది. ఈ సినిమా నేడు( జనవరి 31) విడుదలైంది. ఇదిలా ఉంటే తాజాగా తాను ప్రేమలో పడ్డాను అంటూ షాక్ ఇచ్చింది ఈ ముద్దుగుమ్మ. తాజాగా పూజా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. వరుసగా సినిమాలు రావడం ఆనందంగా ఉందని తెలిపింది. అలాగే నా లైఫ్ లో అప్స్ అండ్ డౌన్ ఉన్నాయి. ఒకప్పుడు ఒక మూవీ అయిపోగానే నెక్ట్స్ సినిమా కోసం ఎదురుచూసేదాన్ని.. . నేను సినిమాలతో ప్రేమలో పడ్డానా.? నాకు ఇప్పటికీ అనిపిస్తుంది అని చెప్పుకొచ్చింది పూజా హెగ్డే. ఈ కామెంట్స్ ఇప్పుడు వైరల్ అవుతున్నాయి





# 'తండేల్' కోసం రాబోతున్న పుష్పరాజ్.!

ంపుష్ప 2 సినిమాతో ఇండియా వైడ్ బ్లాక్ బస్టర్ అందుకున్న ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ చాలా రోజుల తర్వాత ఒక సినిమా వేడుకలో పాల్గొనబోతున్నట్లు తెలుస్తుంది. పుష్ప 2 విడుదల సందర్భంగా సంధ్య థియేటర్ వద్ద జరిగిన ఘటనలో అరెస్ట్ అయిన అల్లు అర్జున్ ఆ తర్వాత బెయిల్ మీద బయటికి వచ్చిన విషయం తెలిసిందే. ఆ ఘటన అనంతరం మీడియా ముందుకు రావడం చాలా తగ్గించాడు అల్లు అర్జున్. తాజాగా ఆయన తన తండ్రి నిర్మాణంలో వస్తున్న సినిమా ఈవెంట్‌కి గెస్ట్‌గా హాజరుకాబోతున్నాడు.నటుడు అక్కినేని నాగ చైతన్య ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం తండేల్ . మలయాళీ బ్యూటీ సాయి పల్లవి కథనాయికగా నటిస్తుండగా.. చందు మొండేటి దర్శకత్వం వహిస్తున్నాడు. గీతా ఆర్ట్స్ బ్యానర్‌పై అల్లు అరవింద్ ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం ఫిబ్రవరి 07న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా వరుస ప్రమోషన్స్ నిర్వహిస్తుంది చిత్రబృందం. తాజాగా తండేల్ ప్రీ రిలీజ్ వేడుకను నిర్వహించబోతుండగా.. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా అల్లు అర్జున్ రాబోతున్నట్లు తెలుస్తుంది. ఇక చాలా రోజుల తర్వాత అల్లు అర్జున్ ఒక మూవీ వేడుకకు వస్తుండటంతో ప్రేక్షకులతో పాటు ఆయన అభిమానులు ఆసక్తికరంగా ఎదురుచూస్తున్నారు.

# కుర్రభామలకు గుబులు పుట్టిస్తున్న శ్రీదేవి..

శ్రీ దేవి విజయ్ కుమార్.. సీనియర్ నటుడు విజయ్ కుమార్ కూతురు ఈ అమ్మడు. ఈ చిన్నది హీరోయిన్ గా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టింది. చైల్డ్ ఆర్టిస్ట్ గా పలు సినిమాల్లో నటించింది. తమిళ సినిమా "రిక్షా మామ" సినిమాతో ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చింది. శ్రీ దేవి విజయ్ కుమార్, మంజుల దంపతుల చిన్న కుమార్తె. ఆమెకు నలుగురు అక్కలు (కవిత, అనిత, వనిత, ప్రీతి), ఒక అన్నయ్య (అరుణ్ విజయ్) ఉన్నారు. వీరందరూ సినిమా ఇండస్ట్రీలో ఉన్నారు. శ్రీదేవి రుక్మిణి సినిమాతో టాలీవుడ్ యూ పరిచయం అయ్యింది. ఈ సినిమాలో చైల్డ్ ఆర్టిస్ట్ గా నటించింది. ఆతర్వాత ప్రభాస్ హీరోగా నటించిన ఈశ్వర్ సినిమా ఆ ద్వారా హీరోయిన్ గా మారింది. ఈ సినిమా మంచి విజయాన్ని అందుకుంది. నిన్నే ఇష్టపడ్డాను, నిరీక్షణ, పెళ్ళి కాని ప్రసాద్, రవితేజ వీర సినిమాల్లో నటించింది. తమిళ్, తెలుగుతో పాటు కన్నడ, హిందీ భాషల్లోనూ న నటించి మెప్పించింది శ్రీదేవి. ఇక ఇప్పుడు పలు టీవీ షోల్లో జడ్జ్ గా వ్యవహరిస్తోంది శ్రీదేవి. ఇక సోషల్ మీడియాలో ఈ చిన్నది చాలా యాక్టివ్ గా ఉంటుంది. రెగ్యులర్ గా అందమైన ఫోటోలను షేర్ చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది. తాజాగా బ్లాక్ కలర్ చీరలో కొన్ని ఫోటోలు షేర్ చేసింది. ఈ ఫోటోలు ఇప్పుడు వైరల్ అవుతున్నాయి.





# పెళ్లి కూతురైన మన్మథుడు హీరోయిన్ అన్షు..

## స్పెషల్ లుక్‌తో సూపర్ హైప్

అక్కినేని నాగార్జున నటించిన మన్మథుడు సినిమాతో హీరోయిన్‌గా సూపర్ ఫేం సంపాదించింది అన్షు. ఈ భామ లాంగ్ గ్యాప్ తర్వాత మళ్లీ తెలుగు సినిమాలో నటిస్తుందని తెలిసిందే. టాలీవుడ్ యాక్టర్ సందీప్ కిషన్ ధమాకా ఫేం త్రినాథరావు నక్కిన దర్శకత్వంలో నటిస్తోన్న చిత్రం మజాకా ఈ చిత్రంలో రీతూ వర్మ హీరోయిన్‌గా నటిస్తుండగా.. రావు రమేశ్, అన్షు మరో కీలక పాత్రల్లో నటిస్తున్నారు.తాజాగా అన్షుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఈ మూవీ లుక్ ఒకటి విడుదల చేశారు మేకర్స్. ఇందులో అన్షును స్టైలిష్ గాగుల్స్ పెట్టుకున్న పెళ్లికూతురు గెటప్‌లో చూడొచ్చు. ఈ లుక్ నెట్టింట వైరల్ అవుతూ సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తుంది. మాస్ ఎంటర్‌టైనర్‌గా వస్తోన్న మజాకా ఫిబ్రవరి 21న విడుదల కానుంది. ఈ మూవీని ఏకే ఎంటర్ టైన్ మెంట్స్, హాస్య మూవీస్, జీ స్టూడియోస్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఇప్పటికే విడుదల చేసిన మజాకా టైటిల్, ఫస్ట్ లుక్‌లో సందీప్ కిషన్ పంచె కట్టులో సరికొత్తగా కనిపిస్తూ సినిమాపై ఆసక్తిని పెంచుతున్నాడు. ఇటీవలే విడుదల చేసిన బ్యాచిలర్స్ ఆంథెమ్ సాంగ్‌కు మంచి స్పందన వస్తోంది. ఇక హీరోహీరోయిన్లు స్టేషన్‌లో ఉన్న సీన్లతో మొదలైన టీజర్.. అక్కడ పోసుకున్నది బీరు కాదండి.. నా ఉసురు అని సందీప్ కిషన్ అంటుంటే.. నాకు తెలియక అడుగుతున్నాను బీర్ బెటరా.. విస్కీ బెటరా అని అడుగుతోంది రీతూవర్మ. దీనికి రకుల్ బెటరా.. రెజీనా బెటరా అంటే ఏం చెప్తానండీ అంటూ రీతూ వర్మ డైలాగ్స్‌తో సినిమా ఫన్ ఎలిమెంట్స్‌తో సాగనున్నట్లు క్లారిటీ ఇచ్చేసింది.

Printed published and woned by Tarigolpula Lakshmi, mahender ,printers karshak Art Printers, Hyderabad and published by office 2-6-376, Jaipuri colony,Nogole village,Uppal mandal, district Ranga Reddy,Post GSI,500068-Telangana RNI NO.APTEL/2012/46853 . Email ID : Prajaswecha@gmail.com, website, www.Prajaswecha.com cell 9381910611, 79892 89492